VISALAANDHRA, VIJAYAWADA, PHONE: No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 14 నవంబరు 1959 * శనివారం [సంచిక 215

పశ్చిమ జర్మనీ రక్షణ వ్యయం హెచ్చింపు

బాన్, నవంబరు 12

పశ్చిమజర్మనీ తన రక్షణ వ్యయాన్ని 1960 సంవత్సరానికి మరో 100 కోట్ల మార్కులు (126 కోట్ల రూపాయలు) హెచ్చించింది.

'కెన్యాలో పరిస్థితి ఏమీ మారలేదు'

కెన్యా జాతీయ నాయకుడు యంబొయా ప్రకటన

వైరియా, నవంబరు 12

కెన్యాలో అత్యవసర పరిస్థితి ప్రకటించి, ప్రభుత్వం ఎలాయించిన ప్రత్యేకాధికారాలన్నీ ఇప్పుడు ఎటూ శాసనసభ్యా ప్రభుత్వానికి దఖలు పడేలాయి కాబట్టి కెన్యాలో పరిస్థితులేవీ మారలేదని కెన్యా జాతీయ నాయకుడు శ్రీ యంబొయా నేడు ప్రకటించారు. కెన్యాలో అత్యవసర పరిస్థితిని స్పష్టీకరిస్తూ ఇటీవల కెన్యా గవర్నరు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

చైనాప్రధాని సూచనకు శ్రీసుందరలాల్, జనరల్ సోఖేలహర్షం

ప్రశాంత వాతావరణం ఏర్పడడానికి ముందు నిస్సైనికీకరణ అవసరమని విజ్ఞప్తి

స్నేహసాధనకై ఉభయ ప్రధానులూ చేసే కృషి సఫలమవ్వాలని ఆకాంక్ష

న్యూఢిల్లీ, నవంబరు 13

భారత - చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై ఉభయదేశాల ప్రధానులు సమావేశం కావాలంటూ చైనా ప్రధాని చౌ-ఎన్-లై చేసిన ప్రతిపాదనకు భారత - చైనా మిత్రమండలి అధ్యక్షులు పండిత సుందరలాల్, అఖిల భారత శాంతిసమితి ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ సోఖేగార్లు హర్షం వెలిబుచ్చారు. సంప్రతింపులకు అవసరమైన ప్రశాంత వాతావరణం ఏర్పడ్డానికి ముందు నిస్సైనికీకరణ జరగడం విజ్ఞప్తి చేశారు.

ఉభయ దేశాల మధ్య తరిగి మామూలు స్నేహ సంబంధాలు నెలకొల్పేందుకు ఉభయదేశాలప్రధానులూ చేసే కృషి సఫలం కావాలని వారు ఆకాంక్షించారు. ఐ. పి. ఎ. వార్తా సంస్థకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వారు పై విధంగా చెప్పారు.

పండిత సుందరలాల్ ఈ విధంగా చెప్పారు.

"ఇటీవలప్రధాని నెహ్రూకు ప్రధాని చౌ-ఎన్-లై వ్రాసిన లేఖకు సంబంధించినంతవరకు చౌ-ఎన్-లై దృక్పథం సహాయకారిగా వుందనడంలో ఎట్టి సందేహంలేదు. తద్వారా ఉభయ దేశాలమధ్య శాంతియుత స్నేహ సంబంధాలు నెలకొనడానికి తోడ్పడుతుందనే ఆశిస్తున్నాను. ఫలితంగా సరిహద్దు సమస్య తుది పరిష్కారం సాధ్యమవుతుంది. వివాద పరిష్కారంలో కొన్ని చిక్కులుంటే వుండవచ్చు. కాని, తుది పరిష్కారానికి కొంత వ్యవధి తీసుకున్నప్పటికీ, సంప్రతింపులు సాగించుకోవాలన్న భావం ఉభయత్రా ద్యోతకమవుతోందనేది చౌ - ఎన్ - లై లేఖ స్పష్టం చేస్తోంది.

"చౌ-ఎన్-లై లేఖలో రెండే రెండు ప్రధానమైన భావాలున్నాయి. (1) ఉభయదేశాల సరిహద్దులు కలిసే చోట నిస్సైనికీకరణ జరగాలి. ఇది చాలా మంచిసూచన. సరిహద్దు ఘర్షణల నివారణకు ఇదెంతో అవసరం. సరిహద్దుఘటనలు జరగకుండా నివారించడానికి తగ్గచర్యలన్నింటినీ తీసుకోవాలన్న కాంగ్రెస్ కార్యవర్గ అభిప్రాయం సరైనదే. అయితే, అటువంటి చర్యలుభారతదేశ ప్రాదేశిక సమైక్యతకు భంగం కలుగని రీతిలోను, దురాక్రమణ అవకాశం వుండే పద్ధతిలోను వుండరాదని వర్కింగ్ కమిటీ చెప్పింది. కాని ముందు నిస్సైనికీకరణ జరిగిన తరువాతనే, ఈ సమస్యను తదుపరి సంప్రతింపులకు వదలాలి.

"ఇక చౌ - ఎన్ - లై లేఖలోని మరో ప్రధాన భావం: సరిహద్దు సమస్యలు తదితర సమస్యల అంతిమ పరిష్కారానికై ఉభయ దేశాల ప్రధానులు సమావేశం కావాలి. ఇది చాల ప్రధానమైన సూచన. సమస్యా పరిష్కారానికంటూ దోహదంచేసేది కూడా. ప్రధానుల సమావేశం అత్యవ

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తరప్రదేశ్‌లో మళ్ళీ రైళ్లో దోపిడి

ఐతే ఈసారి దొంగలు పట్టుబడ్డట్టు వార్త

అల్లాబాదు, నవంబరు 12

వారణాసి- అల్లాబాద్ రైలులో గతరాత్రి ఢిల్లీకి వెళ్లే ఎక్స్‌ప్రెస్ బండిలోని ఒక రిండవతరగతి పెట్టెలో ముగ్గురు దొంగలు ప్రవేశించి ప్రయాణికులను బెదరించి 2 వేల విలువగల నగలు దోచుకొని వెళ్ళారు. ఈ సంఘటన ఫఖమాన్- ఫుల్‌పూరు రైలుస్టేషన్లమధ్య జరిగింది.

అయితే ఈ ముగ్గురిని ఆ తరువాత పోలీసులు అరెస్టు చేశారనీ, చోరీ అయిన సొమ్మంతా దొరికిందనీ రైల్వే అధికారులు చెప్పారు.

ఈ దొంగలు వారణాసిలో ఎక్కారట. రైలు ఫుల్‌పూర్ స్టేషన్ నుండి బయలుదేరిన కొద్ది సేపటికి దొంగలు తమ వద్దవున్న పిస్తోలు, బాకులు బయటికి తీసి, పెట్టెలోవున్న ఇద్దరు మగవారిని, ముగ్గురు స్త్రీలను బెదరించి, వారి కాళ్ళు చేతులు కట్టివేశారు. ప్రతిఘటించడానికి ప్రయత్నించిన ఒక స్త్రీకి బాకు పోట్లుకూడ తగిలాయి.

రైలు ఫఖమాన్ స్టేషన్ సమీపించుతుండగా, దొంగలు ప్రయాణీకులనుండి దోచుకొన్న నగలు, డబ్బుతో క్రిందికి దూకి మాయమయ్యారు

ఈ రైలుపైన ఇలాంటి దారుణం జరగడం ఈ వారంలో ఇది రెండో దఫా.

పంట ఎలుకలపాలు కాగా ప్రజలకు కరువు

షిల్లాంగ్, నవంబరు 12

అస్సాంలోని మైథోలిల్లాలో వేయి చదరపుమైళ్ళ ప్రాంతంలో పంటల్నీ, ఇంటింటాగల ఆహార పదార్థాలన్నీ ఎలుకలు లినిపోగా, కరువు ఏర్పడింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో విమానాల నుండి ఆహారం అందించవలసి వుంటుందని అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం కొద్ది ప్రాంతంలో మాత్రమే ఇలా సైనుండి ఆహారం పడవేస్తున్నారు.

ఈ ఎలుకల దండులను హతమార్చడానికై కొన్ని దళాలు, 10 అడుగుల పొడవుగల పిచికారులు, క్రిమిహరణ పదార్థాలతోను నేడు ఈ ప్రాంతానికి బయలు దేరాయి.

భారత పోలీసుల విడుదలపై చైనా ప్రకటన

శుక్ర, ఆదివారాల మధ్య అప్పగింత

న్యూఢిల్లీ, నవంబరు 12

తమ స్వాధీనంలోవున్న భారత పోలీసులను రేపుగాని, ఆదివారంలోపుగాని ఏసమయంలోనైనాసరే, భారతదేశానికి అప్పగించడానికి చైనా సరిహద్దు గస్తీదళాలు సిద్ధంగావున్నాయని చైనా విదేశాంగ మంత్రి నేడు పెకింగ్‌లోని భారత రాయబారి శ్రీ పార్థసారథికి తెలియజేశారు. పెకింగ్ రేడియో నేటిరాత్రి ఈ వార్తను ప్రసారం చేసింది.

చైనా దళాలకు చిక్కిన భారత పోలీసుల విడుదల, అప్పగింతల విషయమై చైనా - భారత సరిహద్దు గస్తీ దళాల ప్రతినిధులు చర్చించుకుని, నిర్ణయించుకోవచ్చునని కూడా చైనా విదేశాంగశాఖ తెలిపింది.

చౌ-ఎన్-లై లేఖకు నాలుగురోజుల్లో జవాబు

ఉజ్జయిని, నవంబరు 12

చైనా ప్రధాని చౌ-ఎన్-లై తనకు వ్రాసిన లేఖ పరిశీలనలో వుందని, మూడు, నాలుగు రోజులలో ఈ లేఖకు సమాధానం పంపుతామని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 12

చైనాతో ఏ సరిహద్దులపై భారత దేశం సంప్రతింపులు ప్రారంభిస్తుందో తానిప్పుడు వ్యాఖ్యానం చేయలేనని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు పాలం విమానాశ్రయంలో పత్రికల వారికి తెలియజేశారు. అయితే మన దేశ సార్వభౌమాధికారానికి, మన ప్రాదేశిక సమైక్యతకు ఎట్టి భంగమూ కలుగని రీతిలోనే సంప్రతింపులు వుండాలని ఆయన అన్నారు.

డిగోల్ బ్రిటను సందర్శన 1960 ఏప్రిలులో

లండన్, నవంబరు 12

ఫ్రెంచిఅధ్యక్షుడు డిగోల్ భార్యా సమేతంగా 1960 ఏప్రిల్ 5 నుండి 8 వ తేదీ వరకూ బ్రిటన్‌లో పర్యటిస్తారని బకింగ్‌హాం భవనం నుండి ఒక అధికార ప్రకటన నేడు వెలువడింది.

బ్రిటన్ పర్యటనానంతరం డిగోల్ అమెరికాకూడా వెళ్ళి వచ్చునని వాషింగ్టన్ వర్గాల వారనుకుంటున్నారు.

బహుశా ఈ పర్యటన మేలో జరగవచ్చునని అనుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ జూన్ నెలలో సోవియటు సందర్శించే అవకాశం ఉండనే ఉంది.

ఈ పర్యటన ఫలితంగా శిఖరాగ్ర సమావేశం జూన్‌లోగా జరగదేమోనని కూడా అభిజ్ఞవర్గాలు భావించుతున్నాయి.

కృశ్చేవ్‌కు భావే అభినందనలు

అమృతసర్, నవంబరు 11

ప్రపంచ నిరాయుధీకరణ గురించి ఇటీవల సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనలనుగూడా సర్వోదయ నాయకుడు శ్రీ వినోబాభావే నేడిక్కడ అభినందించారు.

"పూర్తినిరాయుధీకరణకు కృశ్చేవ్ యిచ్చిన పిలుపు అచ్చంగా నేను చెప్పినదానినే పోలివుంది" అని హర్షధ్వానాలమధ్య శ్రీ భావే అన్నారు.

సంజీవరెడ్డి ఢిల్లీ చర్చలపర్యవసానం

హైద్రాబాదు, నవంబరు 13

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుండి తిరిగివస్తూనే, ఈనెల 19 వ మళ్ళీ మంత్రివర్గ సమావేశం జరుగుతుందని తెలుస్తోంది. తాను ఢిల్లీలో కాంగ్రెసు అగ్రనాయకులతో జరిపిన సంభాషణల పర్యవసానం, ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎరుకపరుస్తారని తెలుస్తోంది.

శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్ష పదవి స్వీకరించవలసినదిగా కాంగ్రెస్ అగ్రనాయకులు సూచించారనే వార్తలు హ్యాపించిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కేరళకు బదిలీ

న్యూఢిల్లీ, నవంబరు 12

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి మహమ్మద్ అన్సారీ కేరళ హైకోర్టుకు బదిలీచేస్తూ రాష్ట్రపతి ఉత్తరు జారీ చేశారు.

సంతాన నిరోధంకన్నా ఆహారోత్పత్తి ప్రధానం

న్యూయార్క్, నవంబరు 11

భారతదేశంలో సంతాన నిరోధం కన్నా ఆహారోత్పత్తికే ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని ప్రధాని నెహ్రూ నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో తెలియజేశారు.

"ఉత్తర సరిహద్దుల్లో ప్రశాంత పరిస్థితి"

సిక్కింలో చైనా సేనలు లేవని భారత అధికారి వివరణ

డార్జిలింగ్, నవంబరు 13

భారత ఉత్తర సరిహద్దులో పరిస్థితి చాల ప్రశాంతంగానే వుందని తాను తిరిగిన ప్రాంతాలలోని ప్రజలు ఇటీవల సరిహద్దు ఘటనలకు ఏమీ భయభ్రాంతులు కాలేదని మామూలుగానే జీవితం గడుపుతున్నారని సిక్కింలోని వారావరణ పరిశోధనా కేంద్రాలను పరిశీలించి ఇటీవలనే తిరిగి వచ్చిన భారత ప్రభుత్వ వాతావరణశాఖ అధికారి ఒకరు తెలిపారని మన దేశంలోని ఇంగ్లీషు దిన పత్రిక "స్టేట్స్‌మన్" ప్రకటించింది.

ఈ అధికారి సిక్కిం, ఉత్తర సరిహద్దుల్లోని లాచెన్, లాచుంగ్, చుంగ్‌థంగ్, తాంగూ ప్రాంతాలను సందర్శించి వచ్చారు.

సిక్కిం భూభాగంలోకి చైనా సేనలు చొచ్చుకువచ్చినమాట అసత్యమని, సరిహద్దుకు అవతల టిబెట్ భూభాగంలో మాత్రమే చైనా సైనికులు గుడారాలు వేసుకువున్నారని, ఆ అధికారి స్పష్టంగా తెలియజేశారు.

విజయవాడ లాడ్జి హత్యా కేసు

అటెండరు 'వీరయ్య' అరెస్టు

విజయవాడ, నవంబరు 13

ఇక్కడ గాంధీనగరంలోని 'లాడ్జి బసంత్' గుమాస్తాఅయిన శ్రీ కందర్ప రామమోహనరావును అక్కడ పని చేస్తున్న కుర్రవాడైన దేవినేనివీరయ్య ఇటీవలరాయి,ఇనపబద్దిలతో మోది చంపినట్లుగా ఇప్పుడు పోలీసులకు సదరు వీరయ్య నేరాన్ని అంగీకరిస్తూ చెప్పినట్లుగా తెలుస్తున్నది. ఈ కేసును పట్టణ డి. ఎస్. పి. శ్రీ ఎన్. రామచంద్రన్ దర్యాప్తుచేసి సెరక్షన్లు భారత శిక్షాస్మృతి 302, 380 సెక్షన్లకిందట అరెస్టుచేశారు.

వీరయ్య ఆ లాడ్జిలో కొన్నాళ్ళుగా పనిచేస్తున్నాడు. అయితే రామమోహనరావు వీరయ్యకు ఏ విధంగానూ డబ్బుకు చిక్కనివ్వడం లేదు. అందుకని కచ్చిగావుండే ఆదివారంరాత్రి ఈ హత్యకు పూనుకొన్నాడు. రామమోహనరావు వద్దనున్న సైకం 75 రూపాయలు, చేతి గడియారం తీసుకుని దాపులోని ఇసుకలో దాచివుంచాడు.

అణ్వాయుధాలకై పాకిస్తాన్ ఉబలాటం

వీటికై టర్కీ, ఇరాన్, పాకిస్తాన్ దేశాలు ఐక్యంగా అమెరికాను కోరగలవట

కరాచీ, నవంబరు 12

పాకిస్తాన్, ఇరాన్, టర్కీదేశాలకు అమెరికా అణ్వాయుధాలను అందజేయాలని, ఆ దేశ ప్రభుత్వాలు ఐక్యంగా అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను కోరగలవనియూహించగా తెలుస్తున్నది.

ఐసెన్‌హోవర్ డిసెంబరులో కరాచీ వచ్చినప్పుడు తమ అభిప్రాయాలను ఐసెన్‌హోవర్‌కు తెలియజేస్తారని తెలుస్తోంది.

టెహరాన్‌లో నవంబరు 17 న ఈ మూడు రాజ్యాల అధినేతల సమావేశం జరుగుతున్నది. అమెరికా సహాయం అర్థించడంలో తామే ఎవరంటికి వారు కాకుండా, అంతా ఒకే మాటగా మాట్లాడాలని నిర్ణయిస్తారట. అమెరికాను ఎలాంటి ఆర్థికసహాయం అందజేయాలని అడగాలో ఈసమావేశంలో చర్చించి నిర్ణయిస్తారని తెలుస్తోంది.

ముఖ్యంగా సెంటో ప్రాంతానికి (టర్కీ, ఇరాన్, పాకిస్తాన్) ఒక సైనిక మండలం ఏర్పాటు చేయడం, అందులో అమెరికా బ్రిటన్లు పాల్గొనడం - మొదలగు సమస్యలు ఈ చర్చల్లో ప్రాధాన్యం వహిస్తాయని తెలుస్తోంది. ఈ ప్రాంతంలోని కీలక ప్రదేశాలలో ఉక్కడి సైన్యాలు నెలకొల్పవలసిన పాకిస్తాన్ ఆశయమట.

తమకు అణ్వాయుధాలు సరఫరా చేయాలని పాకిస్తాన్ గత రెండేండ్లుగా అమెరికాను అడుగుతున్నది కాని అమెరికా దాని దుష్పరిణామాలెలా ఉంటాయోనని అందుకంగీకరించడం లేదు.

ఆర్థిక శక్తిపైనే దేశరక్షణ ఆధారపడి వుంటుంది

— ప్రధాని నెహ్రూ

ఇండోర్, నవంబరు 12

దేశ సరిహద్దుల రక్షణ సమస్య దేశ ఆర్థిక శక్తిపై ఆధారపడివున్నదని భారత ప్రధాని నెహ్రూ నేడు 2 లక్షల ప్రజలు హాజరయిన ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

ప్రధాని తన ఉపన్యాసంలో ఇంకా ఇలా పేర్కొన్నారు

దేశప్రజలు పొలాల్లో, కర్మాగారాల్లో కష్టపడి పనిచేసి దేశాన్ని శక్తివంతం చేయాలి. అప్పుడు మనపై ఎదుటివారు కన్నెత్తి చూడలేరు.

చైనా దాడులపట్ల మీ కోపం వ్యక్తంచేయాలంటే, మీమీ రంగాల్లో ఇంకా కష్టపడి పనిచేయండి.

చైనా ప్రధాని చౌ ఎన్ లై లేఖకు నా ప్రత్యుత్తర మేలా ఉంటుందో నేను చెప్పలేను. 3, 4 రోజుల్లో నేను సమాధానం పంపనున్నాను. కోద్దిరోజుల్లో మీరదే చూడగలరు. ముందు పంపించిన లేఖలవలెనే దీన్ని కూడ ప్రకటిస్తాము.

సరిహద్దున చైనా దాడులను గూర్చి ఏమిచెప్పనంటారా? అదంతా ఒక చిక్కుసమస్య. దీన్ని ఎదుర్కోవడానికి మేము మీమీ కార్యక్రమాలు తీసుకోవన్నదీ, మన సైన్యాలను ఎక్కడెక్కడికి పంపిస్తున్నది, మేము సన్నాహాలు చేస్తున్నదీ నేను మీకు చెప్పగూడదు. ఇలాంటి విషయాలు బయటికి పొక్కరాదీయకూడదు.

చైనావారి సరిహద్దు గడ్డలపట్ల ప్రజలకు కోపం వస్తుంది చేయడం

(మిగతా 4 వ పేజీలో)

మాక్‌మాహన్ రేఖపై అమెరికా విదేశాంగ మంత్రి హెర్టర్ అభిప్రాయం

వాషింగ్టన్, నవంబరు 12

అమెరికా మాక్‌మాహన్ రేఖను ఎప్పుడూ బలపరచినట్టు తనకు గుర్తు లేదని, అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి క్రిస్టియన్ హెర్టర్ నేడొక పత్రికా విలేఖరి ప్రశ్నకు జవాబు చెప్పారు. మాక్‌మాహన్ రేఖ వివాదం లేదనే భావనతోనే, అమెరికా ప్రకటించబడిన విదేశ పటాలలో ప్రదర్శింపబడినదని, ఆయన అన్నారు. అయితే ఈ సరిహద్దు రేఖను యింతవరకు ఎవ్వరూ ప్రశ్నించలేదన్నారు.

"భారత-చైనా సరిహద్దు వివాదంలో ఎవరిది తప్పు ఎవరిదిఒప్పు అన్న విషయంలో అమెరికాకు ఎటువంటి అభిప్రాయం లేదని" "మీ ఉద్దేశమా" అని మరో విలేఖరి అడిగిన ప్రశ్నకు "అది సరియైన వ్యాఖ్య" అని హెర్టరు జవాబిచ్చారు

భారత-చైనా సరిహద్దుని ఏ అమెరికా దేశస్థుడూ యింతవరకూ సందర్శించి ఈ సరిహద్దు సరిగ్గా నిర్ణయించబడిందో లేదో పరిశీలించలేదన్నారు. అయితే స్నేహదేశమైన భారతదేశసూచన సరియైనదని భావించడం సబబుగానున్నదు కాని నిష్పాక్షికంగా చెప్పాలంటే ఈ విషయంపై ఎలాంటి అభిప్రాయం చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవన్నారు

పత్రికా విలేఖరులగోష్ఠి ముగియగానే "చైనావారు బలప్రయోగం చేయడం భావ్యమని అందులో వారిది పూర్తిగా తప్పేనని" ఒక ప్రకటన చేశారు

పత్రికావిలేఖరులు వేసిన ప్రశ్నలకు వారు జవాబులు కేవలం సరిహద్దు విషయంలో మాత్రమే నాకేశారు కంటే చెప్పని కూడా హెర్టర్ బాలిగా వాదనలను న్యాయశాస్త్ర దృష్టితోనే పరిగణింపబడ్డాయని అన్నారు.

భారతదేశం విషయంలో, అమెరికా అనుసరిస్తున్న విధానం, సరిహద్దు సమస్య దృష్ట్యా ప్రస్తుతం మారవలసిన అవసరం లేదన్నారు. కాని భావిలో ఈ సరిహద్దు వివాదంలో ఏ దేశం తప్పుచేసిందని, అమెరికా నిర్ణయించవలసివస్తే అప్పుడు ఎలాగుంటుందో చెప్పలేమన్నారు. అయితే అటువంటి పరిస్థితులు బహుశా ఏర్పడక పోవచ్చునని అన్నారు.

భారత - చైనా దేశాల వివాదం శాంతికి భంగకరమని ఏ దేశమైనా ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదుచేసినా, లేకపోతే ఐ రా స మధ్యవర్తిత్వం వహించాలని కోరబడితే తప్ప, అధికారయుతంగా, భారత - చైనా సరిహద్దు వివాదంపై ఎలాంటిఅభిప్రాయం ప్రకటించనవసరం లేదన్నారు.

అమెరికా అధ్యక్షుడు భారతదేశం సందర్శించినప్పుడు ప్రధాని నెహ్రూ ఆయనతో సరిహద్దు సమస్యను చర్చిస్తామని, భారత ప్రధాని పత్రికా గోష్ఠి వార్తలనుపట్టి తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు.

లడక్ ఘర్షణలో మరణించాడనుకొన్న కరణ్‌సింగ్ బ్రతికేవున్నాడట

డాక్టరు బాలిగాతో చౌ ఎన్ లై వెల్లడి

బొంబాయి, నవంబరు 13

లడక్ సరిహద్దు ఘర్షణలో మరణించాడని భావించబడుతున్న కరణ్‌సింగ్ బ్రతికేవున్నాడని చైనా ప్రధాని చౌ ఎన్ లై డాక్టర్ బాలిగాకు చెప్పినట్లు నేడు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక ప్రకటించింది.

అక్టోబరు 21వ తేదీన లడక్‌లో జరిగిన ఘర్షణలో హెడ్ కానిస్టేబిల్ మరణించాడని భారత ప్రభుత్వం ప్రకటించింది.

ఆయన ధైర్య సాహసాలను మెచ్చుకుంటూ ప్రధాని నెహ్రూ ప్రసంగించారుకూడా.

లడక్ సంఘర్షణలో చైనావారు మరణించినట్టు, గ్రామస్థులను ఉపయోగించలేదని కరణ్ సింగ్ చెప్పినట్లు కూడా డాక్టర్ బాలిగా తెలిపారు.

హాంకాంగ్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికా విలేఖరితో డాక్టర్ బాలిగా మాట్లాడుతూ చౌ ఎన్ లై తనకు నెహ్రూ వ్రాసిన "భారతదృష్టి" అనే గ్రంథాన్ని చూపి దానిలో పటం చైనాప్రభుత్వవాదనను బలపరుస్తున్నదని వివరించినట్లు తెలిపారు.

అయితే నెహ్రూకు తెలియకుండా ఆ ప్రచురణకర్తలు ఆ పటాన్ని పుస్తకంలో ప్రచురించి వుండవచ్చునని టైమ్స్ ఆఫ్ ఇండియా విలేఖరి టోకా.

లడక్ ఘటనలో మరణించిన పోలీసుల కుటుంబాలకు నగదు గ్రాంటులు

శ్రీనగర్, నవంబరు 12

ఇటీవల జరిగిన లడక్ సంఘటనలో మరణించిన ఎనిమిదిమంది భారతీయ పోలీసుల కుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు గ్రాంటులను కాశ్మీరు ప్రభుత్వం మంజూరు చేసిందని, కాశ్మీరు ప్రధాని యిక్కడ ప్రకటించారు. ఈ పోలీసు జట్టుకు నాయకుడైన కరణ్‌సింగ్ కు టుంబానికి ప్రత్యేకంగా మూడు వేల రూపాయలు మంజూరు చేయబడింది.

ప్రస్తుత శతాబ్దంలోని కొప్పురాజకీయ నాయకుల్లో నెహ్రూ ఒకరని పశ్చిమ జర్మనీ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ప్రకటించింది

ఎరువుల ఫ్యాక్టరీ

వచ్చే బడ్జెట్‌లో కోటిరూపాయలు కేటాయించాలని నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 13

ఎరువుల ఫ్యాక్టరీకై వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో లాంఛనంగా ఒక కోటిరూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర మంత్రివర్గం నేడు సమావేశమై ఈ ఫ్యాక్టరీనిర్మాణానికి సంబంధించిన వివరాలను గూర్చి కొంత చర్చించింది.

ఇంధనపై స్థాపింపబడవున్న కంపెనీలో రాష్ట్ర ప్రభుత్వం 4½ కోట్ల రూపాయల వాటాలు కొనాలని నిర్ణయించింది. 8½ కోట్ల రూపాయలవాటాలు వ్యక్తులు, పైత్రికేటు కంపెనీలు కొనవచ్చుచుకొన్నక్కడ వాటావిలువ 100/-లు. ఈ మొత్తాన్ని రు 25ల చొప్పున 4 కంతులలో చెల్లించాలి.

వచ్చే సంవత్సరం ఇందుకు అవసరమయిన మొత్తాన్ని తెలంగాణా సహకారిటీ బాండ్లను అమ్మడం ద్వారా సేకరిస్తారు.

కర్మాగారానికి అవసరమయిన యంత్రాలన్ని వచ్చేసంవత్సరం టెండర్ నోటీసులు జారీ చేస్తారు. టెండర్లు పిల్చి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం చేయడానికి ఒక సంవత్సరం పడుతుంది.

వికారి నామ సంవత్సర
కార్తీక శుద్ధ
చతుర్దశి ఉ. 11-36
అశ్వని ఉ.7-28

విశాలాంధ్ర

శనివారం 14-11-1959

అవకతవక పరిపాలన

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే కార్యక్రమం అక్టోబరు 1 వ తేదీతో సూత్రప్రాయంగా పూర్తి అయింది. కాని వాస్తవానికి ప్రతి జిల్లాలోనూ పెద్ద పాఠశాలలు నేటికీ ప్రైవేటు మేనేజిమెంట్ల క్రిందనే ఉన్నాయి.

ఇందుకు కారణాలు రెండు. స్కూలు మేనేజర్లు విచ్ఛిన్నంగా పాఠశాలలనూ స్వాధీనంచేయటమో తప్ప, ప్రభుత్వం తనంతట తాను కలుగజేసుకోవడనే సూత్రం ఒకటి. అనేక సందర్భాలలో జిల్లా, తాలూకా విద్యాశాఖాధికారుల, మేనేజర్లనుప్రోత్సహించి పాఠశాలలు ప్రభుత్వ స్వాధీనం కాకుండా చేయటం రెండవది.

ఈ అవకతవకల వల్ల, నేటికీ ప్రైవేటు మేనేజిమెంట్ల క్రింద ఉన్న ప్రాథమికోపాధ్యాయుల కడగండ్లకు మితి లేకుండా ఉన్నది. నెలవు తరబడి వీరికి జీతాలు అందటంలేదని రాష్ట్రంలోని నలుమూలలనుండి వార్తలు వస్తున్నాయి.

తెనాలిలోని వాణీవిపాఠశాల ఉపాధ్యాయులు అసురుసుతమకు నాలుగు నెలలుగా జీతాలు రావటం లేదని నిరాహార దీక్ష పూనారు.

ప్రభుత్వం తన స్కూలుకు 4 నెలలుగా గ్రాంటు ఇవ్వనందువలననే తాను ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేక పోయానని ప్రకటించి, స్కూలు మేనేజరు కూడా నిరాహార దీక్షలో చేరారంటే ప్రభుత్వ పరిపాలన ఎంత అవకతవకగా ఉన్నదో బోధపడుతుంది.

ప్రభుత్వ విధానాన్ని తూట్లు పొడుస్తూ కొందరు జిల్లా, తాలూకా విద్యాశాఖ ఉద్యోగులు ప్రవర్తించటం, దానిని చూస్తూ పై అధికారులు ఊరుకోవటం దారుణం.

అనేక చోట్ల వీరు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా బాహాటమైన ప్రచారం చేస్తున్నారు. పాఠశాలలను స్వాధీనం చేసుకోవలసిందిగా ఉపాధ్యాయులందరూ మహజర్లు పెట్టినా, కొన్ని సందర్భాలలో మేనేజర్లు ఇష్టపడినా, విద్యాశాఖాధికారులు అడ్డుపడిన ఉదాహరణలు న్నాయి. స్కూళ్ళను స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరిన నేరానికి ఉపాధ్యాయులను మేనేజర్లు బర్తరఫు చేసిన ఘటనలూ ఉన్నాయి.

ప్రైవేటు మేనేజర్లతో లాలూచీ అయి తాము ఇంతకాలంగా సాగిస్తున్న అక్రమ సంపాదన అగిపోయిందనే స్వార్థంతోనే కొంతమంది ఉద్యోగులు ప్రవర్తిస్తున్నట్లు కనబడుతోంది. ఈ విధంగా ప్రవర్తించిన విద్యాశాఖ ఉద్యోగులను అదుపులో పెట్టాలి.

ఇవి ప్రభుత్వం తీసుకోవలసిన కనీస చర్యలు.

పోచంపాడు ప్రాజెక్టుకు కోటి రూపాయల కేటాయింపు

ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరం కార్యక్రమంలో చేర్చడానికి నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 13

ద్వితీయ ప్రణాళిక తుది సంవత్సరం ముసాయిదా కార్యక్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టును చేర్చి అందుకు ఒక కోటి రూపాయలను కేటాయించింది.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు సమావేశమై ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరం ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించింది.

ఈ ముసాయిదా ప్రకారం, ప్రణాళిక తుది సంవత్సరం ప్రణాళికా, పథకాల వ్యయం 44 కోట్ల 4 లక్షలు. ఇందులో ఆంధ్రకు 28 కోట్ల 27 లక్షలు, తెలంగాణాకు 15 కోట్ల 76 లక్షలు కేటాయించారు.

ఈ సంవత్సరం మొత్తం వ్యయాన్ని కేంద్రప్రభుత్వం హెచ్చిస్తే కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చును 5 కోట్ల 80 లక్షలకు పరిమితం చేయవలసి వస్తుంది.

మహాకవి కాళిదాసు స్మారక స్థూపం

ప్రధాని సూచన

ఉజ్జయిని, నవంబరు 12

సున్నితమై, సుందరమై కళావైశిష్ట్యము కల్గిన మహాకవి కాళిదాసు స్మారక చిహ్నము నొకదానిని నిర్మించవలసిందిగా, కాళిదాస స్మారక సంఘమును నుద్దేశిస్తూ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

స్మారక స్థూపము బ్రహ్మాండమైన రాతికట్టడము కానవసరము లేదని అని అఖిలభారతీయ సంస్కృతినిసూచింపవలయునని ఉద్బోధించారు. దేశములోని వివిధ ప్రాంతములలోనున్న శిల్పులు వద్దనుండి సూచనలను తీసుకోనవలెనని నెహ్రూ చెప్పారు.

ఎవరి బ్యాలెట్ పెట్టెలు వాళ్ళే తెచ్చుకోవాలి

పాకిస్తాన్ ఎన్నికల నిబంధనలు

కరాచి, నవంబరు 12

డిసెంబరు 26 వ తారీఖున, పశ్చిమ పాకిస్తాన్‌లో ఆరంభం కాను న్న ప్రాథమిక పంచాయతీలకు నిలబడే అభ్యర్థులు ఎవరి బ్యాలెట్ పెట్టెలు వాళ్ళే తెచ్చుకోవాలని, ఇవాళ అధికారిత్యా ప్రకటించిన నిబంధనలలో వున్నది. అలాగే ఈ అభ్యర్థులు గ్రామీణ ప్రాంతంలో 200 రూపాయలు, పట్టణప్రాంతంలో 500 రూపాయలకన్నా అధికంగా ఖర్చుపెట్టడానికివీల్లేదని, ఫరావత్తు సొమ్ము 50 రూపాయలని ఈ నిబంధనలో వున్నాయి.

ఇచ్చినా, జూన్ వరకు ప్రభుత్వం ఆ పాఠశాలను లీసుకోలేదు సరికదా, ఆ స్కూలును పాత మేనేజరు కుమారునికే తిరిగి స్వాధీనంచేయాలని యత్నిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. వీటన్నిటికీ ఎప్పటికప్పుడు ఆ యా ఉపాధ్యాయులు ప్రభుత్వానికి తెలియజేస్తూనే ఉన్నారు. అయినా ప్రభుత్వంలో కదలిక లేదు.

ఈ అవకతవకలన్నిటినీ ప్రభుత్వం వెంటనే సరిచేయటం అవసరం. వివిధ జిల్లాల్లో ఇప్పటికీ ప్రైవేటు మేనేజర్ల యాజమాన్యంలోఉన్న పాఠశాలలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. నెలల తరబడి జీతాలందని ఉపాధ్యాయులను వెంటనే జీతాలు చెల్లించేట్లు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ విభాగం [illegible] విద్యాశాఖ ఉద్యోగులను అదుపులో పెట్టాలి.

ఇవి ప్రభుత్వం తీసుకోవలసిన కనీస చర్యలు.

ప్రధాని నెహ్రూ జన్మదినం

డెహ్రాడూనులో గడపడానికి నిర్ణయం

డెహ్రాడూన్, నవంబరు 12

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కారులో రేపు సాయంత్రం ఇక్కడికి ఢిల్లీనుండి వస్తారు.

ఆయనవెంట శ్రీమతి ఇందిరా గాంధీ వుంటారు.

ప్రధాన మంత్రి తన జన్మదినాన్ని ప్రశాంతంగా తన కుటుంబ సభ్యులతో గడపాలని నిశ్చయించుకొన్నారు. అందుకనే నవంబరు 14 న ఢిల్లీలో వుండకూడదనుకొన్నారు.

తాను డెహ్రాడూన్‌లోవుండే 36 గంటల్లోనూ ఎవ్వరూ - అధికారులు గాని, అనధికారులుగాని చివరికి బాలబాలికలుగాని తనతో ఇంటర్వ్యూకు రాకూడదని ఆయన తెలిపారు.

నవంబరు 15వ తేదీ ఉదయానికి ప్రధానమంత్రి తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

చైనా దాడులపట్ల ఆగ్రహం

నిర్మాణాత్మకమైనకృషి ద్వారా ప్రదర్శించాలని శ్రీ నెహ్రూ

ఉజ్జయిని, నవంబరు 12

తమ తమ రంగాల్లో ఐక్యంగా కొనసాగి నిర్మాణాత్మకమైనకృషి కొనసాగించడం ద్వారా ప్రజలు చైనా సరిహద్దు దాడులపట్లతమకుగలఆగ్రహాన్ని ప్రదర్శించవలసిందిగా ప్రధాని నెహ్రూ నేడిక్కడ అఖిల భారత పంచాయతీ మహాసభలలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

ఆయన యిలా అన్నారు:

ఇది మన దేశానికి పరీక్షా సమయం. ఈ సరిహద్దు సమస్యను మన పూర్తి బలంతో ఎదుర్కొనవలసి వుంది. కేవలం తీవ్రమైన భావ మాట్లాడినంత మాత్రాన చైనా లొక్కచేయదనే విషయం మనకు స్పష్టమే. ప్రతి ఒక్క సమస్యనైనా బలశాలులైన ముసలమ్మవలె గానిగినందున ప్రయోజనమేమీలేదు. మన దేశంలో ధైర్యవంతులవలె మాట్లాడినందువలన లాభమేమీలేదు. చైనావారూకూడా తమ దేశంలో ఇలానే మాట్లాడుదురు. సరిహద్దుసమస్య చాల ముఖ్యమైందికోపోద్రేకంతోకొన్ని తీవ్రమైన ఘటనలు అనడం వలన జరిగేదేమీ వుండదు.

చైనాసరిహద్దు దాడులపట్ల తమకుగల ఆగ్రహాన్ని మన ప్రజలు తమ తమ రంగాలలో దేనో ఒక నిర్మాణాత్మకమయిన కృషి చేయడం ద్వారా ప్రదర్శించాలి. విద్యార్థులు స్వంతంగా ఒక హాస్టలును నిర్మించుకోవచ్చు. అలాగే గ్రామీణులు తమ గ్రామాల్లో తమకు ఉపయోగకరంగా వుండే పనిని ఏదైనా చేసుకోవచ్చు. ఇదంతా మన నిర్మాణాత్మకమైన బలాన్ని చూపెడుతుంది.

ఈ సరిహద్దు సమస్యపై మీకున్న అభిప్రాయాన్ని వెలిబుచ్చవచ్చు. అయితే అంతకంటే ఏదైనా నిర్మాణాత్మకమైన కృషినిజరిపి ప్రజలకుగల క్రమశిక్షణను, బలాన్ని కృత నిశ్చయాన్ని ప్రపంచానికి చూపడం అవసరం.

జనసమార ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 12

ప్రపంచంలో జనసమార రక్షణ, భంధమైన ధీమ ఇదివరకెన్నడూ లేనంత ఎక్కువగా అంటే 30 లక్షల టన్నులు 1958-59 లో తయారైంది.

1959-60 లో అంతకంటే హెచ్చు ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు. భారతదేశంలో గత ఐదేళ్ళ పంటకంటే ఇప్పుడు 80 శాతం అధికంగా ఉత్పత్తి అయింది. దనితో జనసమారకు కేంద్రమైన పాకిస్తాన్ స్థాయికి భారత దేశంకూడా చేరుకుంది.

చైనాలో గత అయిదు రుతువుల్లోనూ, జనసమారపంట మాదిరుల్లు ఎక్కువైంది. 1958-59 లో అక్కడ 53 లక్షల 25 వేల టన్నులు ఉత్పత్తి అయింది.

పిల్లలకు రాష్ట్రపతి సందేశం

బాలల దినోత్సవంనాడు

న్యూఢిల్లీ, డిసెంబరు 12

నవంబరు 14, బాలల దినోత్సవము నాడు, రాష్ట్రపతి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, దేశములోని పిల్లల నుద్దేశించి ఒక సందేశమును రేడియో ద్వారా యిస్తారు. ఇది 8.30 గంటలకు ఇంగ్లీషు హిందీ భాషలలో వినవచ్చు.

జనసమార ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 12

ప్రపంచంలో జనసమార రక్షణ, భంధమైన ధీమ ఇదివరకెన్నడూ లేనంత ఎక్కువగా అంటే 30 లక్షల టన్నులు 1958-59 లో తయారైంది.

1959-60 లో అంతకంటే హెచ్చు ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు. భారతదేశంలో గత ఐదేళ్ళ పంటకంటే ఇప్పుడు 80 శాతం అధికంగా ఉత్పత్తి అయింది. దనితో జనసమారకు కేంద్రమైన పాకిస్తాన్ స్థాయికి భారత దేశంకూడా చేరుకుంది.

చైనాలో గత అయిదు రుతువుల్లోనూ, జనసమారపంట మాదిరుల్లు ఎక్కువైంది. 1958-59 లో అక్కడ 53 లక్షల 25 వేల టన్నులు ఉత్పత్తి అయింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలమునలం

(విశాలాంధ్ర రాజకీయ విలేఖరి)

హైద్రాబాద్, నవంబరు 13

శ్రీ సంజీవరెడ్డిగారి పేరు, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ప్రతిపాదింపబడినదనగానే, ఆంధ్ర మంత్రివర్గానికి ముఖ్యమంత్రి ఎవరౌతారనే విషయంమీద ఇక్కడ అప్పుడే ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. దానితోబాటు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవిని ఎవరుఅధిష్ఠించాలనే సమస్యకూడా ఉదయిస్తున్నది. పిడతల రంగారెడ్డిగారు రెండేళ్లపూర్తు అధ్యక్షులుగా వుండడానికి అధిష్ఠాన వర్గం అనుమతి యివ్వలేదని యిప్పుడు భావింపబడింది.

ఈ మధ్యన పంచాయతీ ఎన్నికల సందర్భంలో మంత్రి బాబూరావు సంజీవయ్యగారి పాత్ర చాలామందికి రుచించలేదని, అంచేత ఆయన్ని మంత్రివర్గంనుండి తప్పించడానికి యిది సరియైన అవను అని, సంజీవయ్యగార్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంస్థ అధ్యక్షులుగాచేస్తే మంచిదని అనుకుంటున్నారు. సంజీవయ్యగారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులైతే, రాష్ట్ర కాంగ్రెస్‌లో సంజీవరెడ్డి గ్రూపుకు ప్రాబల్యంకూడా తగ్గదు.

అయితే సంజీవయ్యగారికి ఈ ప్రతిపాదన అంతరుచించినట్టు కనబడదు. ఆయనకు ఇదంతా బలవంత ప్రాప్తమైనదే. బంగారంపానిని 'మంత్రి పదవిని' కరులుకోవడమంటే, ఈ రోజుల్లో కాంగ్రెస్ వర్గాల్లో దిగ్రమోహపడ్రేసే తెస్తుంది!

అధ్యక్ష, కార్యదర్శి పదవులకు బహు చక్రాని అర్హతలు

ఎన్నికలలో అక్రమ పద్ధతులను అవలంబించారని కానవస్తే సభ్యత్వం [illegible] నుండే ఈ ద్వారాన చెప్పబడిన వి. వి. రాజునాగారేమో ప్రదేశ్ కాంగ్రెసుకు కార్యదర్శి.

ప్రభుత్వ నిబంధనలను సవరించి ప్రక్కకుపెట్టి పంచాయతీలకు, స్థానిక సంస్థలకు పాలకవర్గపార్టీ గుత్త సంస్థలుగా తయారు చేయాలని కేరళవిధాన ప్రయోగసమీక్షి, కాంగ్రెసును ఆక్షేపాసుపాలు చేసిన సంజీవయ్యగారేమో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు.

కాని ఈ కాంగ్రెస్ అధ్యక్షపదవికి కూడా పోటీలేకపోలేదు. లోగడ అల్లూరి కృష్ణా జిల్లా వాస్తవ్యులే, పిడతల రాయలనీరుచారు. అంచేత ఈమాటు కాంగ్రెస్ అధ్యక్షపదవి తెలంగాణాకు చెందాలని, తెలంగాణా కాంగ్రెస్ నాయకులు (అంటే జె. వి. వర్గంవారు) - వాదిస్తున్నారు. దీనిలో పడిగా ఆంధ్రత్వంకూడా లేకపోలేదు. ఈమాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి మూడు సంవత్సరాలుంటుంది. అంటే 1962లో జరిగే సాధారణ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే అవకాశం వారికి చిక్కుతుందన్న మాట. అంచేత జి. వి. యూ కాంగ్రెసు అధ్యక్ష పదవిని, నిన్నట్వం చెయ్యగలని, అనుకుంటున్నారు.

అల్లూరివారి మోజు

కాగా, అల్లూరి సత్యనారాయణ రాజుగారికి ముఖ్యమంత్రి పదవిమీద మోజున్నట్లు [illegible] చెబుతున్నారు.

ముఖ్యమంత్రి కాకపోతే, ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టుకోవచ్చు. ఏవి ఎలాగున్నా, ఈమాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవిని సంజీవరెడ్డి నడ్డం సులభంగా [illegible] కుంటుకోరు.

సుందరలాల్ సోఢేల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సరం ఉభయదేశాల ప్రభుత్వాలు సదభిప్రాయాన్ని కల్గివున్నాయి. కాబట్టి పరిష్కారం సాధ్యమనే నమ్ముతున్నాను. తద్వారా అది ఉభయదేశాలకుసంతృప్తి కరంగా వుండగలదని, భారత-చైనా మిత్రత్వం పెంపొందుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ సోఢే ప్రకటన

శ్రీ సోఢే ఇంటర్వ్యూలో యిలా చెప్పారు: "ప్రధాని చౌ-ఎన్-లై వ్రాసిన స్నేహపూర్వక సహాయకలేఖ ప్రధాని నెహ్రూ దూరదృష్టితోనూ, విజ్ఞతతనూ అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి చాల అనుగుణ్యంగా వుంది. ఉభయ దేశాల ప్రధానుల సమావేశం కావాలన్న చౌ-ఎన్-లై ప్రతిపాదనను మనం అంతా ఆహ్వానించాలి. సత్వరమే సమావేశంకావాలి. వీరిద్దరి సమావేశంవల్ల ఉభయదేశాలకు సంతృప్తి కరంగా సరిహద్దు సమస్య పరిష్కారం కాగలదు.

"భారత - చైనాలమధ్య సంబంధాలు చెడ్డనిపోవడంవల్ల ఈ రెండుదేశాలకే కాదు, ఆసియాకూ, యావత్తు ప్రపంచ శాంతికీ విఘాతం కలిగిస్తుందన్న మన ప్రధాని నెహ్రూ అభిప్రాయంతో ప్రధాని చౌ-ఎన్-లై లేఖ ఏకీభవిస్తోంది. ఉభయ ప్రధానుల సంయుక్త సమావేశం జయప్రదంగా జరగాలంటే, ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం వుంది. ఈ దృష్ట్యా మా స్తే, నిస్సైనికమండలం ఏర్పడ్డం ఎంతో అవసరం. తద్వారా లాంగ్జూ, లడక్‌లలో జరిగిన దురదృష్టకర సంఘటనల్లాంటివి ఇకముందు జరక్కుండా ఈ మండలం ఆదరణలో తోడ్పడుతుంది. సాయుధ దళాలు ఉపసంహరింపుకున్నంత మాత్రాన, సరిహద్దులు నిర్ణయించినట్లుగా భావించరాదు.

"ఉభయ దేశాల మధ్య తిరిగి మామూలు స్నేహసంబంధాలు నెలకొనడంకోసం నెహ్రూ, చౌ-ఎన్-లైల సమైక్య కృషికి అన్నివిధాలా విజయం లభించాలనే మనమంతా ఆశిద్దాం. భారత - చైనాలు రెండింటికీ శాంతి అవసరం. ఉభయ దేశాల ప్రజలు సుఖమయ భవిష్యత్ నిర్మాణానికి ఇదంతో అవసరం."

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి, నవంబరు 11

1959 సెప్టెంబరు నెలలో జరుపబడిన ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఈ క్రింది సెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైరి.

ఇంటర్మీడియేట్ ఫలితాలు

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 114 15 256 428.

పార్టు I ఇంగ్లీషు: 2 8 6 11 12 14 20 25 27 28 32 నుండి 34 110 11 13 17 18 21 36 38 నుండి 40 46 47 51 52 230 31 35 నుండి 39 41 57 58 63 65 70 75 85 88 375 80 81 84 85 91 94 96 497 38 42 44 45 47 49 నుండి 51 53 57 నుండి 60 64 66 68 70 72 నుండి 77 83 84 568 72 74 76 82 90 నుండి 92 96 97 600 65 67.

సెకండ్ లాంగ్వేజి

పార్టు II: 1 నుండి 3 5 6 37 110 నుండి 13 53 227 42 55 57 58 77 374 నుండి 76 427 31 36 85 87 587 88 601 03.

ఆప్షనల్ సబ్జెక్టులు

పార్టు III: 14 15 153 నుండి 56 59 60 62 72 73 78 79 82 నుండి 84 86 88 నుండి 92 96 112 21 23 38 74 86 నుండి 89 91 నుండి 95 208 09 13 నుండి 15 17 20 22 23 26 45 నుండి 47 50 51 59 99 300 02 07 11 19 22 28 నుండి 30 37 39/40 49 51 నుండి 53 55 56 64 నుండి 67 70 72 78 81 97 403 04 07 10 17 19 20 23 25 45 94 98 505 07 09 12 14 22 25 26 35 36 45 నుండి 47 50 53 56 61 74 76 604 07 11 14 16 24 26 29 31 33 35 36 38 40 43 నుండి 45 47 49 51 56 57 59 61 నుండి 63 71.

673 నెంబరు విద్యార్థి ఫలితము తరువాత ప్రకటింపబడుతుంది.

1959 నవంబరు, 22 తేదీ నాటి మార్కుల పట్టీలు పంపబడతాయి.

వినోబా స్వర్ణదేవాలయ సందర్శన

అమృతసర్, నవంబరు 12

అమృతసర్‌లోని స్వర్ణదేవాలయాన్ని, గురియన్ వాలాబాగ్‌ని, మన్ యూనా నుంచిరాన్ని మంగళవారం గురుద్వారాలని ఆచార్య వినోబా సందర్శించారు. స్వర్ణదేవాలయంవారు ఆయన గౌరవార్థం ఒక శాలువను బహూకరించారు.

కమ్యూనిస్టు జాతీయ సమితి సమావేశం

సరిహద్దు సమస్యపై చర్చలకొనసాగింపు

మాస్కో, నవంబరు 12

భారత-చైనా సరిహద్దు సమస్యపై కేంద్ర కార్యవర్గం రూపొందించిన ముసాయిదా తీర్మానంపై నేడుకూడా కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తన చర్చలను కొనసాగించింది.

నిన్నటినుండి సమావేశానికి 101 మంది సభ్యులకూ 90 మంది సభ్యులు హాజరవుతున్నారు.

ఈ వేళ ఆరుగంటలపాటు జరిగిన చర్చలో శ్రీయుతులు యస్. ఎ. డాంగే, నంబూద్రిపాద్, భూపేష్ గుప్త, జడ్. ఎ. అహమ్మద్, జ్యోతిబాసు, డాక్టర్ అధికారి, సోహన్ సింగ్ జోష్ (పంజాబు), సోమనాథ్ లహిరి (బెంగాల్), యస్. యస్. యూసుఫ్ (యు. పి.) రామకృష్ణపతి (ఒరిస్సా), జాతీశాస్త్రి (బెంగాల్), శంకరయ్య (తమిళనాడ్,) యస్. యల్. ఉపాధ్యాయ (కర్ణాటక), దశరథ్‌దేవ్ (త్రిపుర) మొదలుగాగల వారు పాల్గొన్నారు.

తీర్మానంపై చర్చ రేపు కూడా సాగగలదని, రేపటి సాయంత్రానికి ఆమోదించగలదని పార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తెలియవస్తోంది.

జాతీయసమితి సమావేశంలో జరిగిన చర్చలను గురించి పార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తమకు తెలిసినవంటూ పి. టి. ఐ. వార్తా సంస్థ ఈ క్రింది విశేషాలను తెలుపుతోంది:

వర్కింగ్ కమిటీ ధోరణిపై విమర్శ

చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ప్రధాని నెహ్రూకు వ్రాసిన తాజా లేఖపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానధోరణిని నేడు చర్చలో పాల్గొన్న పలువురుసభ్యులు విమర్శించినట్లు తెలుస్తోంది. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీసుకొన్న ఈధోరణి వలన సరిహద్దు సమస్యా పరిష్కారానికి ఉభయ దేశాలమధ్య వెంటనే జరుగవలసిన సంప్రతింపులు ఆలస్యమయ్యే ప్రమాదం గలదని వారు భావిస్తున్నారు.

చౌ ఎన్ లై లక్ష్యాలూ, చర్యలు, సమన్యాయతను ఆహ్వానించవలసినదానికి బదులు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ "దురాక్రమణ జరిగిందన్న" విషయమై ప్రస్తావించడం బాగుండ్లేదని వారు విమర్శించారు. ఉభయ దేశాలమధ్య సరిహద్దు ఏదన్న విషయం యింకా తేగాదాలో వుండగా సరిహద్దులోవున్న గస్తీ దళాలమధ్య జరిగిన సంఘర్షణలను ఆధారం చేసుకొని మన భూభాగంపై చైనా దురాక్రమణ జరిపిందని ఆరోపించడంలో అర్థంఏమీ కనపడటంలేదని వారు వాదించారు. తాము దురాక్రమణ జరపలేదని ఒక వైపున చైనావారు చెప్పుతూవుండగా ఇలా మాటిమాటికి దురాక్రమణ విషయం ప్రస్తావించడంవల్ల సంప్రతింపులకు జాప్యం చేయడానికి తోడ్పడవగల దని వారన్నారు.

సంప్రతింపులకు షరతులు

భారత-చైనాల మధ్య సహజమైనసరిహద్దుగా మాక్ మోహన్ రేఖ వుండాలన్న విషయమై దాదాపు అందరూ అంగీకరిస్తున్నారని, అయితే సంప్రతింపులకు షరతులు పెట్టకోవడం సరియైన పద్ధతికాదని వారు తెలిపారు.

త్రిభాంగేతన ప్రసంగంలో కేంద్ర కార్యవర్గంరూపొందించినతీర్మానాన్ని సభ్యులకు వివరించారు. ఈశాన్య ప్రాంతంలో మాక్ మాహన్ రేఖ సహజ సరిహద్దుగా వుండగలదని, అయితే పశ్చిమాన లడక్‌లో పరిస్థితి అయోమయంగా వుండటం వలన దానిని స్పష్టమైన పార్టీ ఒక అభిప్రాయం వెలిబుచ్చకుండా వుండటమే సరిగా వున్నదని తెలియజేశారు.

ఉభయ దేశాల ప్రధాన మంత్రులు సమావేశమై అక్కడ సరిహద్దును నిర్ణయించుకోవడం అవసరమన్నారు.

నెహ్రూ ఉజ్జయినీ ప్రసంగంపట్ల నిరసన

నిన్న ఉజ్జయినిలో ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ భారతీయ రాజకీయ వ్యవహారాల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్రను నిర్వహించడం కష్టంలేదంటూ అన్న మాటలను సభ్యులు నేటి తమ ప్రసంగాలలో తీవ్రంగా నిరసించారు.

సరిహద్దు నిర్ణయానికి ఉభయ దేశాలమధ్య జరగాల్సిన సంప్రతింపులు ఆలస్యం పడ్డకున్నంతసేపు సభ్యులు ఆందోళనను వ్యక్తపరిచారు. ప్రధాని చౌఎన్‌లై ప్రతిపాదనను ఇరువైపు ప్రభుత్వం స్వీకరించి అంగీకరించి సంప్రతింపులకు పూనుకోవడం అవసరమని విజ్ఞప్తి చేశారు.

భారత - పాకిస్తాన్ సరిహద్దు తగాదాలను పరిష్కారం చేసుకోవడానికి జరిగే సంప్రతింపులకు భారత ప్రభుత్వం ముందుగా ఎలాంటి షరతులను పెట్టలేదనీ, అదే పద్ధతిలో చైనాతో సంప్రతింపులకు అభ్యంతరం వుండరాదనీ సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు. ఇంతవరకూ మా భూభాగమేనని మరొకరు ముందుగా అంగీకరించితేనే సంప్రతింపులకు సిద్ధపడతామని చెప్పడంలో అర్థం కనబడటంలేదనీ, తగాదా అంశంగా వున్నప్పుడే దేనిపైనయినా సంప్రతింపులు జరుపుకొని ఒక నిర్ణయానికి వస్తారని వారన్నారు. ఒకరు చెప్పినదానిని మరొకరు అంగీకరించితే తగాదాయే వుండదు. ఇంకా అప్పుడు సంప్రతింపులు ఆవసరమే లేదుకదా అని సభ్యులువికరించారు.

భారత-చైనాల మధ్యగల సరిహద్దు వివాదాన్ని ఆధారం చేసుకొని కొన్ని రాజకీయ పార్టీలవారు దేశంలో యుద్ధోన్మాదాన్ని సృష్టించుచున్నారనీ, ఈ సమయంలో కమ్యూనిస్టుపార్టీ యుద్ధవాతావరణాన్ని అరికట్టడానికి శక్తికొలదీ కృషి చేస్తూ సంప్రతింపులద్వారా శాంతియుతంగా తగాదాను పరిష్కరించుకోవాలని కోరుతున్నదని వారన్నారు.

రేపు భారత-చైనా సరిహద్దు సమస్యపై తీర్మానాన్ని ఆమోదించగానే శ్రీ సంబూద్రిపాద్ కేరళ ఎన్నికలపై ప్రతిపాదించబోయే తీర్మానాన్ని పార్టీ జాతీయ సమితివారు చర్చకు తీసుకొంటారు.

ప్ర. సో. పార్టీ విశేషాలు

బొంబాయి, నవంబరు 11

పార్టీలో తన అభిప్రాయాలతో బహు తక్కువ మంది మాత్రమే ఏకీభవించినప్పటికీ తనను పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకొన్నందుకు శ్రీ అశోక మెహతా నిన్న ప్రజాసోషలిస్టుపార్టీ ప్రతినిధులను మెచ్చుకొన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ ఒక "కుటుంబంగా" వ్యవహరిస్తున్నదనీ, అందువలననే కాంగ్రెసుతో సహకరించాలన్న తన అభిప్రాయాలను తిరస్కరించినా, తన పేద్దరికాన్ని నిలబెట్టిందనీ శ్లాఘించారు.

నూతనంగా ఎన్నుకోబడిన పార్టీ జాతీయ కార్యవర్గంలో 28 గురు సభ్యులున్నారు. పార్లమెంటులో పార్టీ నాయకుడుగా వున్న ఆచార్య కృపలానీ కార్యవర్గ సభ్యుడుగా లేక పోవడం గమనించతగ్గ విషయం. స్వతంత్రపార్టీ నాయకుడైన యమ్. ఆర్. మసానీ సతి శ్రీమతి శకుంతల శ్రీ వాల్చందను కార్యవర్గసభ్యురాలుగా తీసుకోవడం మరొక విశేషం.

సహారాలో అణ్వస్త్ర పరీక్షలు

ఐరాస ఖండన

ఐరాస కార్యాలయం, నవంబరు 12

ఐరాస రాజకీయ సంఘం సహారాలో ఫ్రాన్సు తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షలపట్ల నిరసనను తెలియజేస్తూ జెడ్డాక తీర్మానం ఆమోదించింది. తీర్మానానికి 45 ఓట్లు అనుకూలంగానూ, 28 ఓట్లు వ్యతిరేకంగానూ వచ్చాయి.

వెనుకబడిన దేశాల ప్రజలు విప్లవకర మార్పులు

కోరుతున్నారని కొలంబో రాష్ట్రాల సమావేశంలో సుబాండ్రియో ప్రసంగం

జకార్తా, నవంబరు 11

ఆసియా, ఆఫ్రికా ప్రదేశాలనివయ్యంలో ప్రత్యుత్తేజకరమైనదని, అని ఆర్థికంగా వెనుకబడినవే ఐనప్పటికీ ప్రజలు చైతన్యవంతులై త్వరితగతిని విప్లవకర మార్పులు తీసుకు రావాలని వాంఛిస్తున్నారని, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుబాండ్రియో, కొలంబో దేశాల సమావేశంలో చెప్పారు. డాక్టరు సుబాండ్రియో మహాసభ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

పశ్చిమదేశాల ఆర్థిక అభివృద్ధికి వెనుకబడిన దేశాల పరిస్థితికి మధ్య నున్న తేడాని ప్రస్తావించి "ఈ దేశాలు ఆర్థికంగా వెనుకబడివున్నా, అభివృద్ధిగతిని విప్లవకర మార్పులు తీసుకు వచ్చి అభివృద్ధి పొందాలని ఎంతగానో వాంఛిస్తున్నారని? అన్నారు.

దేశాలు అభివృద్ధి చెందుతున్న దశలో చైతన్యంతోపాటు కొంత అలజడి వుంటుందని, ఈ అస్థిర పరిస్థితులను ఉపయోగించుకోడానికిగాను, అస్థిర పరిస్థితులు కొనసాగేలాగున కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయన్నారు.

తరువాత న్యూజిలాండు ప్రధాని వాల్టర్ నాష్ మాట్లాడుతూ, ఆసియా ఆఫ్రికా దేశాలలో ఆహార పరిస్థితియే ప్రపంచంలోని ముఖ్యసమస్య అని, అందుచేత ఈ సమస్య పరిష్కారమే ఏషియా నానికైనా ప్రాథమికంగా వుండాలని అన్నారు.

ప్రపంచప్రజాస్వామ్య విధ

రేడియో

ఆదివారం, నవంబరు 15

విజయవాడ

357.1 మీటర్లలో (840 కిలో సై)

ఉదయము : 6-30 సుప్రభాతము, ప్రసారవిశేషాలు, వాద్య సంగీతం; 6-40 భక్తిరంజని 7-0 తె. వా; 7-15 'అమరవాణి'; 7-30 ఎ ఐ ఆర్ వాద్య బృందం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 పాలవెల్లి; మధ్యాహ్నము : 12-30 లలిత సంగీతం; 1-0 కె. వి. రాఘవాచార్యులు : వయొలిన్; 1-30 గాత్ర సంగీతం; 1-50 తె. వా; 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-30 వెలది సుబ్బారావు : వేణువు; 3-0 సంక్షిప్త శబ్ద చిత్రం (మ. రిలే); సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు - అహల్య గేయ నాటిక; 7-30 ఊ భ య కుశలోపరి; 7-40 లలిత సంగీతం : తాతా బాబయ్య; 8-0 డి. పాండురంగరాజు; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-45 గాత్ర సంగీతం; 9-0 ఆం. వా; 9-15 లలిత సంగీతం; 9-30 కె. వి. రాఘవాచార్యులు : వయొలిన్; 10-0 భక్తి రంజని; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీటర్లలో (740 కిలో సై)

ఉదయము : 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 అమరవాణి; 7-30 రాగ లక్షణం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 గోవిందరావ్ దంతాలే; 8-45 పిల్లలకు కొన్ని పాటలు (హిందీ); 9-0 చిన్న పిల్లలకు; మధ్యాహ్నం : 12-30 చిత్రజగత్; 1-0 రంగవల్లి; 1-30 ప్రాచీన్ సుగమ సంగీత్; 1-50 తె. వా; 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 ఉ. వా; 2-20 బాలవినోదం; 3-0 శబ్ద చిత్రం (మద్రాసునుండి రిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 నగరవాణి; 7-0 తె. వా; 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 నాటిక (ఉర్దూ); 8-0 చిత్ర సీమ; 8-45 సుగమ సంగీత్ : ఎ. మూర్త్యాస్; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 సుగమ సంగీత్ శాస్త్రీ; 10-0 భక్తిరంజని ఫోటాలు; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

42.02 మీటర్లలో (7140 కిలో సై)

ఉదయము : 6-30 సుప్రభాత్; 8-45 పి. ఎస్. లక్ష్మి; మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 2-10 శాస్త్రీయ సంగీతము; 2-30 బాలవినోదం; సాయంత్రము : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 పి. ఎస్. లక్ష్మి; 8-0 చిత్ర సీమ; 9-15 శాస్త్రీయ సంగీత్; 9-30 సుగమ సంగీతగోష్ఠి; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, నవంబరు 13
(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి. పాట్లా	125	8 0
నూస	125	0 0
నవరసు	83	0 0
కండి : 100 తులములు	207	0 0
తులము	2	2 0

ధాన్యా ధరలు

24 సెంబరు	రు 33	0 0
వంకసన్నాలు	31	8 0
12 సెంబరు	30	8 0
అక్కుళ్ళు	29	4 0
కుసుమ	29	4 0
కొణామణి	29	4 0

బియ్యం ధరలు

24 సెంబరు	రు. 77	0 0
వంకసన్నాలు	74	0 0
12 సెంబరు	72	0 0
అక్కుళ్ళు	69	0 0
కుసుమ	69	0 0
కొణామణి	69	0 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥	55/-	56 0 0
కందులు	46/-	49 0 0
నల్లపెసలు (మాగాణి)	58/-	59 0 0
పచ్చపెసలు 230 పౌ॥	57/-	60 0 0
పచ్చపెసలు (మెట్టది)	46/-	48 0 0
పెసలు (దేశవాళి)	45/-	46 0 0
పెసలు(పంజాబు)	36-0-0	37 8 0
ధనియాలు26కుంచాలు	76/-	85 0 0
వులవలు	38/-	44 0 0
ఆముదాలు		48 0 0
పందరాగ (వుయ్యూరు)		118 0 4
కొబ్బరినూనె డబ్బా		40 0 0
వెల్లుల్లి మణుగు	10-12-0	11 4 0
బెల్లం ,,	5-4-0	6 0 0
మిర్చి ,,		35 12 0
నీరుల్లి ,,	2-2-0	2 4 0
చింతపండు (నూ॥)	14-0-0	19 0 0
నువ్వులనూనె ,,		36 0 0
పేరుశనగపప్పు 177 పౌ॥		
జగ్గయ్యపేట		61 0 0
కోనాడ		63 0 0
[illegible]		17 4 0

కోక్ 160 పౌనులు	25	4 0
కొబ్బరికాయలు 1000 పాతవి	27౫/-	
,, కొత్తవి	237/-	238 0 0
నంచులు 100	105	0 0
డిటో ఫార్వర్డు	98	0 0
తవుడు 2 పట్టు	9	8 0
,, 3 పట్టు	11	12 0

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

విజయవాడ, నవంబరు 12

విజయవాడ తాలూకా గూడవల్లి పంచాయతీకి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కోనేరు రంగారావుగారు అధ్యక్షులుగాను, శ్రీమతి వుయ్యూరు పున్నమ్మ గారు స్త్రీ సభ్యులుగాను ఎన్నికయ్యారు.

లాలుపురం

గుంటూరు తాలూకా లాలుపురం పంచాయతీకి శ్రీ సభ్యరాలుగా శ్రీమతి గుర్తి తిరుపతమ్మ (కమ్యూనిస్టు), అధ్యక్షులుగా శ్రీ వుగ్గిరాల కోటేశ్వరరావు (గ్రామ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి) ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

సోమవరం

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా సోమవరం పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఏకగ్రీవంగా నవంబరు 9వ ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు జంపన అప్పల నరశింహరాజు, మత్సా పద్దరాజు, జాజుల నారాయణమూర్తి, చందక రామస్వామి, కడారి పెదకోటయ్య, పేపకాయల వీర్రాజు, మంచిశంటి కిన్నయ్య.

దురిమెర్ల

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా దురిమెర్ల పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ మేడికొండ కృష్ణయ్యనాయుడు గారిని యెన్నుకున్నారు.

మూల్పూరు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా మల్పూరుగ్రామపంచాయతీకి మహిళా సభ్యురాలుగా శ్రీమతి కోల్లూరు ఈశ్వరమ్మ, అధ్యక్షులుగా శ్రీ వెనిగళ్ళ వెంకటసుబ్బయ్యగార్లు ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

పడ్లమూడి

తెనాలి తాలూకా పడ్లమూడి పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీమూర్తి దేవర వెంకటప్పయ్యగారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

సాపాడు

గుంటూరు తాలూకా సాపాడు గ్రామ పంచాయతీకి శ్రీమతి నామా భారతమ్మగారు మహిళా సభ్యురాలుగానూ, అధ్యక్షులుగా శ్రీపల్లిపోరయ్యగారూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

దూదేకొండ

కర్నూలుజిల్లా, పత్తికొండతాలూకా దూదేకొండపంచాయతీకి శ్రీసభ్యురాలుగా శ్రీమతి యం. శేషమ్మగారూ, అధ్యక్షులుగా శ్రీ యం నారప్పగారు (తాలూకాకమ్యూనిస్టుకమిటీసభ్యుడు) ఏకగ్రీవముగా ఎన్నికయినారు.

శేకూరు

గుంటూరుతాలూకా శేకూరు పంచాయతీబోర్డుకు నవంబరు 10 వ తేదీన మహిళా సభ్యురాలుగా శ్రీమతి లజ్జంకి రామతులశమ్మనూ, అధ్యక్షుడుగా శ్రీగైరుబోయినవినాయకయ్యనూ, ఉపాధ్యక్షుడుగా శ్రీ వుయ్యూరు బంద్రయ్యనూ ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

ఓనికిలి

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా ఉనికిలి పంచాయతీ అధ్యక్షుడుగా బాల్లిపల్లి గంగరాజు, పాలమరశెట్టి అచ్చన్నగారు ఉపాధ్యక్షులుగానూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మహిళా సభ్యురాలుగా శ్రీమతి యల్లపు మహాలక్ష్మమ్మ ఎన్నుకోబడింది.

పెనుకొండ డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు సస్పెన్షన్

పెనుకొండ, నవంబరు 10

అనంతపురంజిల్లా పెనుకొండ డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు తాలూకా పంచాయతీలడబ్బును అపహరించారనే ఆరోపణ మీద పెనుకొండ డివిజనల్ పంచాయతీ ఆఫీసరుగారికి పంచాయతీ అధ్యక్షులు పిటిషన్లు పెట్టారు. ఆయన వాటిని విచారణ చేశారు. ఈ పిటీషన్లు బుజువైనందున డిప్యూటీ పంచాయతీ ఆఫీసరును సస్పెన్షన్ లో పెట్టారు.

డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు తాలూకాలో గల పంచాయతీ అధ్యక్షులతో వివిధ పేర్లతో డబ్బు అపహరించినట్లు ఆరోపణలు చేసినట్లు వార్తలకు బిడికేమే. (వి. వి.)

పైరా పంచాయతీసమితిలఅధ్యక్ష ఉపాధ్యక్షులకు సన్మానం

పైరా, నవంబరు 7

శ్రీయుతులు చింతిరెడ్డి నరసయ్య, కంబిండ రంగారావుగార్లు పైరా పంచాయతీసమితికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంలో స్థానిక కమ్యూనిస్టుసమితి సన్మానం చేసింది. ఈ సందర్భంలో జరిగినసభకు మధుపుర సమితి సభ్యులు, పురప్రముఖులు హాజరయ్యారు.

సర్పంచి అసోసియేషన్ ఎన్నికలు

కమ్యూనిస్టుల, స్వతంత్రుల గెలుపు

నర్సాపురం, నవంబరు 11

ఈ నెల 4 వ తారీఖున పెందర్లపల్లి జిల్లా నర్సాపురం తాలూకా పంచాయితీల సర్పంచీల (అధ్యక్షుల) సమావేశం జరిగింది. తాలూకా పంచాయితీల సర్పంచీల అసోషియేషన్ కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకునేందుకు ఈ సమావేశం జరిగింది. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీవారూ, తదితర స్వతంత్ర సర్పంచీలూకలసి కాంగ్రెసు పక్షంవారిని ఓడించారు.

ఈ అసోసియేషన్ అధ్యక్షులుగా తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సి. విఠల్ రెడ్డి ఎన్నుకోబడ్డారు.

ఉపాధ్యక్షులుగా స్వతంత్రులు శ్రీ వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా స్వతంత్రులు శ్రీసి.లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా స్వతంత్రులు శ్రీచంద్రారెడ్డిగారలు ఎన్నికయినారు.

ఇంకా ఈ దిగువవారుకూడ సభ్యులుగా ఎన్నికయినారు. శ్రీ సీతారాంరావు (కోశాధికారి), శ్రీయుతులు బలరాం(క), లక్ష్మిగాడు (క), నారాయణరెడ్డి, పంకుగ భూమయ్య (క), లక్ష్మీకాంతరావు (క), పాండురంగం (క).

పశ్చిమ గోదావరి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ స్థాపనకు ఏర్పాట్లు

నిడదవోలు, నవంబరు 11

పశ్చిమ గోదావరిజిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకూ, ఆ సంస్థకు కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకునేందుకూ నిడదవోలులో నవంబరు 29 వ తారీఖున లింగమూర్తి ఆస్పత్రిలో సమావేశం జరుగుతుందని శ్రీయుతులు వి. వి. యల్. యన్. రాజు, రామానుజరావుగారలు ప్రకటిస్తున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ రిఫరీ అసోసియేషన్ కమిటీ వీరిద్దరికీ అధికారం నుచ్చినట్లు తెలియజేశారు. వారింకా ఈవిషయంగా ప్రకటిస్తున్నారు.

జిల్లా అసోసియేషన్‌లో సభ్యులు కాదలచిన జిల్లాలోగల ఫుట్‌బాల్ సంస్థలు, 'అఫిలియేషన్ ఫీజు' క్రింద రు 10/- లు చెల్లించాలి. ఆ విధంగా చెల్లించిన సంస్థలు సమావేశానికి ప్రతినిధులను పంపాలి. "శ్రీ వి. వి. యల్. యన్. రాజు, లింగమూర్తి, నిడదవోలు" అడ్రసుకు వ్రాసి దరఖాస్తు ఫారములు తెప్పించుకోవచ్చు. ఆసక్తి వున్న వ్యక్తులు సమావేశానికి రావచ్చును.

ఆంధ్ర ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ అంగసౌష్టవ పోటీలు

కాకినాడ, నవంబరు 12

డిశంబరు 12, 13, 14, 15 తేదీలలో 15 వ ఆంధ్ర ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్, అంగసౌష్ఠవపోటీలు, మరియు మూడవ తూర్పుగోదావరి ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్, అంగసౌష్ఠవపోటీలు, మధ్యయ ఆంధ్ర ఎమెచ్యూర్ కుస్తీపోటీలు కాకినాడలో జరుగుతాయి. వివరములకు "కార్యదర్శి శ్రీ రోళ్ళ సీతారామయ్యనాయుడు, జగన్నాథపురం, కాకినాడ"కు వ్రాయాలి.

ఒంగోలు తాలూకా చెడుగుడు పోటీలు

ఒంగోలు, నవంబరు 11

ఏలూరు తాలూకా పోతునూరు శివారు ఒంగోలు యువజన సంఘం ఆధ్వర్యాన ఒంగోలు, పోతునూరు, దోసపాడు గ్రామములకు కలిపి చెడుగుడు పోటీలు 8 వ తారీఖునుండి జరుపబడినవి. మొత్తం 14 టీములు పాల్గొన్నవి. గురునాథ్ మెమోరియల్ (ఒంగోలు) రన్నర్సుగా నిక్సన్‌రాజ్ మెమోరియల్ (ఒంగోలు) విన్నర్సుగా నిలుపొందినవి. ఈ గ్రామములోనే వచ్చేసంక్రాంతికి తాలూకా చెడుగుడు పోటీలు జరుపుటకు యువజనసంఘం నిశ్చయించినది.

నవంబరు విప్లవ దినోత్సవం

నూజివీడు, నవంబరు 9

నూజివీడు తాలూకా హోరుచెర్లపల్లి గ్రామంలో గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ నెల 7 వ తారీఖున నవంబరు విప్లవ దినోత్సవం జరిగింది.

పక్కన గ్రామ శాఖ కార్యదర్శి శ్రీ అక్కనేని ఫణికన్నారాయణగారు అధ్యక్షత వహించారు.

[illegible] తాలూకా కమ్యూనిస్టు [illegible] కార్యకర్త [illegible] ప్రాముఖ్యతనుగురించి ప్రసంగించినారు.

తెన్నాలి తాలూకా [illegible] సభ్యుడు శ్రీ పాటూరి వెంకటేశ్వరరావుగారు మాట్లాడారు. సభానంతరం కోసూరి పున్నయ్యగారిచే [illegible] చెప్పబడింది. [illegible]

నల్గురి పిల్లలతో సహా స్త్రీ ఆత్మహత్య

ముంగిలిపట్టు, నవంబరు 9

చిత్తూరుజిల్లాలో ముంగిలిపట్టు గ్రామంలో శ్రీమతి సావిత్రి అను నామె తన నల్గురు బిడ్డలతోసహా నేటి ఘన్యాహ్నం పన్నెండు గంటలకు బావిలోనూతికి చనిపోయినది. బిడ్డలూ మరణించారు. ఈ సంఘటనకు కారణం కుటుంబకలహాలని తెలియవచ్చుచున్నది. ముందు పిల్లలను బావిలోకి త్రోసి, ఆతర్వాత ఆమె దూకింది.

పనిఉందన్న మిషతో పొరుగాల నుండి కుర్రవాడినికూడ ఆమె తీసుకు వచ్చి ఈ విషాద సంఘటనకు తలపడింది. (వి. వి.)

మహబూబాబాద్ సమితి ప్రభుత్వోపాధ్యాయులసంఘం

మహబూబాబాద్, నవంబరు 8

వరంగల్లు జిల్లా మహబూబాబాద్ సమితికి నేరిన ప్రభుత్వోపాధ్యాయుల సర్వ సభ్య సమావేశం జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

సంఘాధ్యక్షులుగా శ్రీ ఇంద్రారెడ్డి గారు, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. పట్టాలానాగారు, కార్యదర్శిగా శ్రీ హుమాయిన్‌గారూ, కోశాధికారిగా శ్రీమతి శకుంతలగారూ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

పాపుగుమాస్తాలచట్టం ఉల్లంఘించినందులకు యజమానులకు జరిమానాలు

తెనాలి, నవంబరు 11

తెనాలిపట్టణంలోని వివిధ వ్యాపారస్తులు పాపుగుమాస్తాలచట్టం ఉల్లంఘించినందులకు తెనాలి 1 వ, 2 వ సర్కిల్సు లేబరు యిన్‌స్పెక్టర్లు కేసులు పట్టుకొని కోర్టులో దాఖలుచేశారు. గత నెలరోజులనుంచి స్థానిక మేజిస్ట్రేటు వాటిని విచారించి ఈక్రింది వారికి జరిమానాలు విధించారు.

కిరాణా జాట్లు యజమానులైన శ్రీయుతులు మందూరు బాపనయ్యగారు రు. 25/-లు, భాస్కరుని వెంకటేశ్వర్లుగారు రు. 25/-లు, కూనిశెట్టి పుల్లయ్యగారు రు. 25/-లు, యర్రాల నాగరత్నంగారు రు.20/-లు, మాచేటి స్వామిగారు రు. 15/-లు, మగ్గిసుబ్బారావుగారు రు. 15/-లు, చుండూరు లక్ష్మీనరసింహారావుగారు రు.10/-లు, మెడికాటి శేషావతారరావుగారు రు. 5/-లు.

బట్టలుకొట్లు యజమానులైన తెనాలి క్లాత్ మర్చంట్సు ఎసోసియేషన్ జాయింటు కార్యదర్శి, వాసవీ కెట్ స్టాయిల్సు యజమాని అయిన శ్రీ గొల్లపూడి చంద్రమౌళేశ్వరరావు గారికి రు 5/-, రాజన్ సన్స్ యజమాని మంగినూరు హనుమంతరావుగారికి రు 10/-, జయలక్ష్మీజ్యూయలర్సుమార్టు యజమాని శ్రీ కోల్లూరు కోటయ్యగారికి రు 10/-, ప్రసాద్ చైల్డ్‌వర్క్సు యజమాని ప్రసాదరావు గారికి రు 10/-లు, పంపులర్‌కొట్టు యజమాని వేణుగోపాలరావు గారికి రు 20/-, నూనెవ్యాపారులు వెంకటేశ్వర్లుగారికి రు 25/-, హోటలు యజమాని వేమా కోటయ్యగారికి రు 25/-, సీతారామప్రింటింగ్ వర్క్సు యజమానికి రు 5/- పాంటుసు కాఫీడిపోవారికి రు 5/-, విధించారు. జరిమానాలు వెంటనే చెల్లించారు.

సభలు సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ సదస్సు (కన్వెన్షన్) నవంబరు 15వ తేదీన సాయంత్రము 3 గంటలకు విజయవాడ (స్టేజ్ పబ్లిక్ అసోసియేషన్ భవనం)లో జరుగుతుంది.

●

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నవంబరు 21, 22 తేదీలలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

సమితి సభ్యులు 20 వ తేదీ రాత్రికే చేరుకోవాలి. సమావేశం ఉదయము 8 గంటలనుండి ప్రారంభం కాగలదు.

జిల్లా సమితి కార్యవర్గసమావేశం 20- తేదీన ఉదయము 8 గంటల నుండి ఉంటుంది. కావున కార్యవర్గ సభ్యులు 19 వ తేదీ రాత్రికే చేరుకోవాలి. సర్కిల్ కమిటీలు 18, 19 తేదీలలో జరుగును.

* * *

వరంగల్లుజిల్లా వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం నవంబరు 16 వ తారీఖున ఉదయం 8 గంటల నుండి వరంగల్లు ఆఫీసులో జరుగును. బంజరు భూముల సమస్య, జిల్లా, తాలూకా సంఘాల నిర్మాణ సమస్యలు చర్చించబడును.

* * *

నవంబరు 22 వ తేదీ ఆదివారం కడియం 7 గంటలకుండి తిరువాని టౌనుహాలులో, రాయలసీమ గ్రామోద్యోగుల 15 వ సమావేశం జరుగును. సభ ఉదయంనుండి జరుగును. గ్రామోద్యోగుల సమస్యలు చర్చింపబడును.

రేపల్లె మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

రేపల్లె, నవంబరు 13

గుంటూరుజిల్లా రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ కొత్త చైర్మన్‌ను ఎన్నుకొనుటకుగాను మొన్న సమావేశమయింది. ఆర్. డి. ఓ. అధ్యక్షత వహించారు. పదహారు మంది సభ్యులకుగాను 14 మంది హాజరయ్యారు.

శ్రీ మేకారావు కోటేశ్వరరావు (కమ్యూ) గారు చైర్మన్ పదవికి శ్రీ నేతి వెంకటరమణగారిని సూచించగా శ్రీ కసుయుర్తి రాఘవయ్యగారు బలపరచారు. తర్వాత ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిపాలన నిర్వహణ సక్రమంగలేని కారణంగ కమ్యూనిస్టుపార్టీ యిలర స్వతంత్రులతో కలిసి లగడపాటి చైర్మన్ శ్రీ నిజయరాయయ్య వైస్‌చైర్మన్ శ్రీ వెన్నం వెంకట కృష్ణారావుగార్ల మీద అవిశ్వాసతీర్మానం పెట్టారు. అది ఆమోదింపబడినందున యీ కొత్త ఎన్నిక జరిగింది. శ్రీ నేతి వెంకటరమణగారి ఎన్నికకు కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు వుంది. (వి. వి.)

కర్నూలుజిల్లా యన్. జి. వో సంఘం వార్షికోత్సవం

కర్నూలు, నవంబరు 9

కర్నూలుజిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవము నిన్న ఎన్.జి.వో హాల్‌లో జరిగింది. జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్. జి. వో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మహబూబ్ గారు మహాసభతో హాజరయ్యారు. శ్రీ మహబూబ్ గారు ప్రతినిధులను సుద్బోధించి ప్రసంగిస్తూ ఎన్. జి. వో లందరు రాజ్యాంగంలో నున్న ప్రాథమిక హక్కులను కాపాడుకొనుటకు సంసిద్ధం కమ్మని, అందరు విక్యనిధికి సహాయపడవలసిన యన్. జి. ఓ. సంఘము గుర్తింపు నిబంధనలు ఇంతవరకు ఉల్లంఘించలేదని వక్కాణించారు.

అధ్యక్షులు శ్రీ వి. వి. రమణయ్యగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీజి. రామయ్యగారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై. సుబ్బశర్మను, తదితర కార్యవర్గ సభ్యులనూ ఎన్నుకున్నారు.

మధ్యంకళావిదర్ చారిటీ "వెంకన్న కాపురం"అనే నాటిక ప్రదర్శనతో సభ ముగిసింది.

కమ్యూనిస్టుపార్టీకి కానుక

విజయవాడ, నవంబరు 11

విజయవాడ వాస్తవ్యులు శ్రీ సలాది వెంటయ్యగారు తన తమ్ముని కుమారుడు "మహేశ్వర్"ను దత్తత తీసుకొనగా సంవత్సరంలో నేటి ఉదయం జరిగిన ఉత్సవంలో పట్టణ కమ్యూనిస్టు కమిటీకి రు. 25 లు విరాళంగా యిచ్చారు.

మిషన్ పాఠశాలల మేనేజిమెంటు వైఖరి

విజయవాడ, నవంబరు 11

కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలోని మిషన్ హైస్కూలు యజమాన్యం ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించుటకు సంఘటితమగుచున్నారు. ఈ సమస్యలు పరిష్కరించుటకు మిషన్ మేనేజిమెంటువారు మాత్రం ఏమీ పాటు చూపి స్వాధీనపరచుకుండా కాలయాపన చేస్తున్నట్లు యథేచ్ఛగా తెలుస్తుంది.

పెద్దాపురం బిల్లు చేనేత సహకార సంఘం ఎన్నికలు

పెద్దాపురం, నవంబరు 10

నిన్న మధ్యాహ్నము 3 గంటలకు సంఘ కార్యాలయములో శ్రీ అల్లిక చినవీరభద్రంగారి అధ్యక్షతన పెద్దాపురం శ్రీగణపతి సిల్కు చేనేత సహకార సంఘ మహాజనసభ సమావేశము జరుపబడినది. సంఘమునకు 60-61 సంవత్సరమునకు ఈ దిగువ చూచిన పరిపాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు అల్లిక చిన వీరభద్రంగారు అధ్యక్షులు, గోగు చిట్టియ్య ఉపాధ్యక్షులు గ్రామాలనుంచి అయిదుగురు డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు.

నర్సాపురం నాటక కళాపరిషత్తు సమావేశం

నర్సాపురం, నవంబరు 12

నర్సాపురం నాటక కళా పరిషత్తు సమావేశం యిన్నాడు ఆఫీసు గ్రంథాలయంలో అక్టోబరు 31 వ తారీఖున సమావేశమయింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. 1960 ఫిబ్రవరి 7 నుండి 11 వ తారీఖు వరకూ [illegible] నిర్ణయించారు.

శ్రీయుతులు [illegible] ఎ. [illegible] యల్. [illegible] కార్యదర్శి, [illegible] కార్యదర్శి, మరికొందరు ప్రముఖులతో [illegible] ఎన్నుకోబడింది.

సంక్షిప్త వార్తలు

చిరంపురం

ఆంధ్ర సంస్కృతి సమితి ఆధ్వర్యమున జరుపబడిన సాహిత్య సమావేశంలో శ్రీ కాశీభట్ల నారాయణరావు (యం. యల్. సి.) ప్రసంగించారు. శ్రీ నారాయణరావుగారు 'కవి - లక్ష్యం' అన్న విషయాన్ని గూర్చి ప్రసంగిస్తూ, కవి మానవత్వాన్ని సంపొందించేవాడు కావాలి. హృదయ స్పందనం లేనివాడు కవి కాలేడని చెప్పారు.

శ్రీ నారాయణరావుగారు తన కవితాగేయాలను విన్పించారు.

సర్పవరం

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలో ఈనెల 7 న అఖిలభారత సహకార వారోత్సవం జరిగింది. ఉదయం పట్టణంలో బ్యాండువాయిద్యముతో ఊరేగింపు జరిగింది. స్థానిక కోఆపరేటివ్ యూనియన్ వద్ద యూనియన్ అధ్యక్షులు శ్రీ వాగంటి సత్యనారాయణగారు సహకార జెండా ప్రతిష్ఠించారు.

పాచిపెంట

శ్రీకాకుళంజిల్లా పాచిపెంటలోని దీపావళినాడు సాహిత్యగోష్ఠి జరిగింది. నాలుగు మంది కవులు, రచయితలు కావ్యగానం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ వీరపరాజు గారు అధ్యక్షులుగా, శ్రీ పి.వి. ఎన్. పాత్రోగారు కార్యదర్శిగా, శ్రీ యువరాజావారు ప్రధాన పోషకులుగా "కవితా సమితి"ని ఎన్నుకొన్నారు.

నిరసపుల్ల

చెన్నూరు తాలూకా నిరిస - పుల్ల గ్రామాల రైతులు సమావేశమై క్రింది రైతుసంఘ కమిటీని ఉభయ గ్రామాలకూ ఎన్నుకున్నారు.

అధ్యక్షులు : శ్రీ ఐతు శంకయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ సుబ్బయ్య, కార్యదర్శి, సభ్యులు: బోందాల్లు, కుమ్మరి పోచం, మాసెంపెల్లి మల్లయ్య, పున్నం చానయ్య, జల్లిపల్లి రాములు గార్లు.

సంద్యాల

అఖిలభారత సహకార సప్తాహం నవంబరు 7 వ తేదీన విక్కిరాలగూడెం రీజింగు యూనియన్ వారి ఆధ్వర్యంలో జరిగింది. కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు తదితరులు బహిరంగసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి కోఆపరేటివ్ సిబ్బంది వారి స్థానిక కార్యక్రమం నిర్వహించబడినది.

వీరవాసరం

భీమవరం కో-ఆపరేటివు సీనియరు ఇన్‌స్పెక్టరుగారి ఆధ్వర్యాన వీరవాసరం బిమిత్ కుటీర పరిశ్రమ సహకారసంఘం ఆఫీసులో సహకారసంఘ వారోత్సవం జరిగింది.

గుంటూరు

నాదస్వర విద్వాంసులైన శ్రీ గుంటుపల్లి పాపయ్యగారిని జనవరిలో సన్మానించుటకు నవంబరు 9 వ తేదీ ఖుద్ద గుంటూరులో సన్మాన సంఘం ఏర్పాటైనది.

గుంటూరు

నవంబరు 8 వ తేదీన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి పత్రంలో గుంటూరు టెక్స్‌టైల్ డీలర్సు ప్రథమ వార్షికోత్సవము లేనిటి విందుతో జరిగినది. పట్టణములోని అనేకమంది పెద్దలు హాజరయి సభను జయప్రద మొనర్చిరి.

బూర్గిల

హిందూపురంతాలూకా బూర్గిలలో శ్రీ. శ్రీ. శెట్టిపల్లి బసప్పగారి స్మారకార్థం వారి కుమార్తె దానమిచ్చిన ఎకరం స్థలంలో శ్రీయుతులు పూలకుంట నరసింహస్వామి, ఆదినారాయణగారలిచ్చిన రు. 8 వేల భూరాబడితో వైద్యాలయం నిర్మింపబడింది.

ఆకివీడు

ఆకివీడు పంచాయతీ బ్లాకు సమితి ప్రారంభోత్సవం నవంబరు 7 వ తేదీన జరిగింది. బ్లాకు సమితి అధ్యక్షులైన శ్రీ గోకరాజు రంగరాజు పతాకావిష్కరణ చేశారు. సమితి సభ్యులూ, పాలక సభ్యులూ హాజరైనారు.

ఉప్పరపల్లె

కడపజిల్లా ఉప్పరపల్లె గ్రామంలో నిర్మితమగు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసుగారి అధ్యక్షులను నవంబరు 7 వ అఖిల భారతి సహకార సప్తాహము జరిగింది.

హరిజనుల విద్యాసౌకర్యాలు పొడిగించాలి

అంతర్వేదిపాలెం, నవంబరు 10

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా అంతర్వేదిపాలెం పంచాయతీ పరిధిలో కోఆపరేటివ్ [illegible] సమావేశం శ్రీయం. [illegible] అధ్యక్షులు జరిగింది. [illegible] యిచ్చిన [illegible] నిరాకరించినందు 1960 [illegible] పనిని ప్రభుత్వాన్ని కోరియూ తీర్మానం చేశారు. మరియు యిళ్ళస్థలాలను దురాక్రమణ కోరుతూ తీర్మానం చేశారు. ప్రభుత్వాన్ని అర్థించారు.

అరెస్టు చేయబడ్డ వ్యక్తికి పోలీసు లాకప్‌లో గాయాలు

రాజంపేట పోలీసు స్టేషన్లో

రాజంపేట, నవంబరు 9

రాజంపేట తాలూకా నుర్నూరు గ్రామానికి చెందిన మొగలి కాల్వ వెంకటనర్సయ్య అను వ్యక

తుంగభద్ర వర్క్‌షాపులో ప్రాజెక్టు తలుపులు తయారీ

ఇందుకు ఆంధ్ర - మైసూరు ప్రభుత్వాలచే కంపెనీ స్థాపన

హైద్రాబాద్, నవంబరు 18

ఆనకట్టలకు ఉక్కుతలుపుల్ని, విద్యుదుత్పత్తి కవసరమయిన పెన్‌స్టాకు పైపుల్ని తయారుచేయడానికి ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు ఒక పథకం తయారుచేశాయి. ఈ పని తుంగభద్ర ప్రాజెక్టువర్క్‌షాపులో వచ్చే సంవత్సరంనుండి ప్రారంభ మవుతుంది.

ఇందుకై ఉభయ ప్రభుత్వాలు కలిసి ఒక కంపెనీ స్థాపించనున్నాయి. దీనికి 2 కోట్లవరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం 4 లక్షలతో కంపెనీ ప్రారంభమౌతుంది.

ఉభయ ప్రభుత్వాలు పెట్టుబడి మొత్తాన్ని చెరిసగం చెల్లిస్తాయి.

కంపెనీ రిజిస్టరు చేయడం ఈ నెలాఖరులో జరుగుతుంది.

తుంగభద్ర ప్రాజెక్టు వర్క్‌షాపును ఈ కంపెనీ స్థానం చేసుకొని పైపనులు అందులో నిర్వహించడానికి అనువుగా దీన్ని అభివృద్ధి చేస్తారు.

తుంగభద్ర ప్రాజెక్టు నిపుణులకమిటీ నేడిక్కడ సమావేశమై ఈ కార్యక్రమ వివరాలను చర్చించారు.

ఈ కంపెనీ మేనేజింగు డైరెక్టరు నేడీ విషయం వెల్లడించారు. వైకమిటీ సమావేశంలో ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీరుక్లు, మైసూరు ప్రభుత్వ పారిశ్రామిక సలహాదారు శ్రీ బాలకృష్ణ, ప్రాగాటూల్స్ కర్మాగారానికి చెందిన శ్రీ వెంకటరామన్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు పెద్ద శిక్ష అవసరం లేదట

న్యాయమూర్తి సూచన

హైద్రాబాదు, నవంబరు 12

బాల్యవివాహాలు దేశంలో ఎక్కువగా జరగడంలేదు కాబట్టి, బాల్యవివాహ నిషేధ చట్టంక్రింద దాఖలయ్యే కేసుల్లో కఠిన శిక్షలు విధించ నవసరం లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ భీమశంకరం నేడొక తీర్పులో పేర్కొన్నారు.

ఆయన తీర్పులో ఇలా అన్నారు:

"ఈ శాసనాన్ని ప్రజలంతా బలపరుస్తున్నారే. 3 దశాబ్దాలక్రితం బాల్యవివాహాలు సామాలు విషయమే. కాని నేను ఇవి బహుస్వల్పంగాజరుగుతున్నాయి."

11 సంవత్సరాల వయస్సున్న తన బిడ్డకు పెళ్ళి చేసినందుకు క్రింగోర్టులో కోర్టునారు లేచేవరకు శిక్ష, 5 వందల రూపాయలు జరిమానా విధించగా, ముద్దాయి హైకోర్టుకు అప్పీలుచేశాడు. అప్పీలులో, శిక్ష రద్దుచేసి జరిమానా వంద రూపాయలకు తగ్గించారు.

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు

ఎన్నికల కార్యక్రమం నిర్ణయం

హైద్రాబాదు, నవంబరు 12

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తుకు ఎన్నికల కార్యక్రమం క్రిందివిధంగా నిర్ణయించారు.

అచ్చంపేట, మక్తల్ బ్లాకులు: నవంబరు 19, మన్నెనూరు, ధన్వాడ, కాశీ బ్లాకులు: నవంబరు 29, మహబూబ్ నగర్, కేశమ్పేట్, వనపర్తి బ్లాకులు: 23 వ తేదీ, సాతాపూరు, షాద్నూరు, అడ్డాకల్లు బ్లాకులు: నవంబరు 24.

ఈ జిల్లాను 23 బ్లాకులుగా విభజించారు. వీటిలో 11 బ్లాకుల్లో పంచాయతీ సమితులు ఏర్పరచారు.

జిల్లా పరిషత్తు అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు నవంబరు 30 న ఎన్నికలు జరుగుతాయి.

సిర్పూరులో ఐయన్ టియుసి అక్రమాలు

హైద్రాబాదు, నవంబరు 12

సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాయకత్వాన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన కొంతమంది రౌడీలు, సిర్పూరు కాగితం ఫ్యాక్టరీ కార్యాలయాలపైన దాడిచేసి కుర్చీలు, బల్లలు, కిటికీలు తెలుపులు బద్దలుచేశారు. కొందరిపై సోడా బుడ్లు, రాళ్ళు విసిరారు. కెమిస్టులు మేనేజరును చుట్టుముట్టారు. అతను స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా వున్నాయి. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

'భారత ఉత్తర సరిహద్దులకు ప్రమాదంలేదు'

—శ్రీ తిమ్మయ్య

సంగ్రూర్, నవంబరు 12

భారత ఉత్తర సరిహద్దులకెట్టి ప్రమాదమూలేదని, మన పర్వతశ్రేణుల రక్షణకు తగ్గబలం మనసైన్యానికి ఉందని భారత సైన్యాధిపతి జనరల్ తిమ్మయ్య నేడు చెప్పారు.

పర్వతశ్రేణుల రక్షణకు మన రక్తాన్ని ధారపోయడానికికూడ సిద్ధమే నన్నారు.

సంగ్రూర్ జిల్లా సైనిక, నౌక, వైమానిక సిబ్బంది సంఘంవారిస్వాతంత్ర్యపత్రానికి సమాధానమిస్తూ తిమ్మయ్య యీ విధంగా చెప్పారు. ఈ సమావేశానికి సుమారు రెండువేలమంది మాజీసైనికులు, సైనికోద్యోగులు హాజరైనారు.

"దేశంలో క్రమశిక్షణఅనేది అత్యవసర సమస్య. మంచి క్రమశిక్షణను సెలకొల్పడంలో మాజీ సైనికులు ప్రముఖపాత్ర వహించగలరు" అని కూడా ఆయన అన్నారు.

సరిహద్దువివాదంపై హోంమంత్రిప్రసంగం

భువనేశ్వర్, నవంబరు 12

చైనాతోవచ్చిన సరిహద్దువివాదం శాంతియుతంగా పరిష్కరింపబడడానికి అనువుగావుండేందుకు, ముందు వారాక్రమించుకొన్న భారతభూభాగాలను చైనా ఖాళీచేసి వెళ్ళాలని నేడిక్కడజరిగిన తూర్పు ప్రాంతీయ మండలం సమావేశంలో ప్రసంగిస్తూ భారతప్రభుత్వ హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ చెప్పారు.

"నిజమైన సరిహద్దు వివాదాల పరిష్కారానికి శాంతియుత పద్ధతులను యాపాందించుకోవాలంటే ముందు ఎక్కడైతే దురాక్రమణ జరిగిందో అక్కడ ఖాళీచేసిపోవాలి: దురాశాపూరితమైన కబళించే చమనస్తత్వంతో భారత భూభాగాలు తమవనికోరే కోర్కెలను విరమించుకోవాలి" అన్నారు.

ఇరుగు పొరుగు రాజ్యమైన చైనాతోటి స్నేహబాంధవ్యాన్ని సెలకొల్పుకోవాలనే భారతవిధానం చైనా తీసుకొన్న అతిక్రమణ చర్యలవల్ల దెబ్బతిన్నదనీ, సాంప్రదాయంగానూ, కావాలని రూపొందించుకున్న విధానంవల్లనూ కూడ అంతర్జాతీయ వ్యవహారాలలో శాంతిమార్గాలనే భారతప్రభుత్వం చేపట్టిందనీ, భారతదేశ సమగ్రస్వరూప రక్షణకు ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదనీ శ్రీ పంత్ చెప్పారు.

తాతా కంపెనీ ఉక్కుధరలు: భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 11

తాతా యినుము ఉక్కు కంపెనీ, ఇండియా యినుము ఉక్కు కంపెనీల వారి ఉక్కు ధరలను టన్ను ఒక్కింటికి 5 రూపాయలు అదనంగా పెంచడానికి భారత ప్రభుత్వం అనుమతించినట్లు నేడు ఒక అధికార ప్రకటన వెలువడింది.

తెనాలి ఉపాధ్యాయుల నిరాహారదీక్ష

తెనాలి, నవంబరు 12

తెనాలిలోని వాణీ విద్యాలయా (ఎలిమెంటరీ) నికి చెందిన ఆరుగురు ఉపాధ్యాయులు నిన్నటినుండి నిరాహారదీక్ష పూనారు.

ఈ ఆరుగురు ఉపాధ్యాయులకు పాఠశాల మేనేజిమెంటు గత నాలుగు నెలలనుండి జీతాలు చెల్లించడంలేదు. వీరి ఉద్యోగం యింకా రిన్యూ కాలేదు. ప్రభుత్వ డిపార్టుమెంటు గ్రాంటు పంపడంలేదు. కాబట్టి మేనేజిమెంటువారు ఉపాధ్యాయులకు జీతాలు యివ్వకుండా బాధ పెడుతున్నారు. జిల్లా విద్యాశాఖాధికారికి, డిపార్టుమెంటుకు ఉపాధ్యాయులు నోటీసు యిచ్చారు. కాని యింతవరకూ ఏ చర్యా తీసుకోబడలేదు. ఫలితంగా ఉపాధ్యాయులు నిరాహార దీక్షను ప్రారంభించారు.

వీరితోపాటు, గ్రాంటు యివ్వనందుకు పాఠశాల మేనేజరుకూడా నిరాహారదీక్ష పూనారు. (వి. వి.)

భారత రాజకీయ రంగంలో ముస్లిం లీగు పునఃప్రవేశం

అహమ్మదాబాద్, నవంబరు 12

రాబోవు సాధారణ ఎన్నికలలో "మరింత శక్తివంతంగా పాల్గొనడానికి లీగు నిర్ణయించుకొన్నదని భారత ముస్లింలీగు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ చెప్పారు.

భారతదేశంలో వివిధప్రాంతాలలో ముస్లింలీగును పునర్నిర్మించే కార్యక్రమంలో దేశమంతటా పర్యటిస్తూ ప్రస్తుతం వీరిక్కడికి వచ్చారు. ఇక్కడొక పత్రికా గోష్ఠి జరిపారు.

తాను వెళ్ళిన ప్రతిచోటా ముస్లిం ప్రజానీకంలో అత్యంత ఉత్సాహం కనిపించిందనీ, వారందరినీ ఐక్యపరచినందువల్ల "యీ దేశంలో పెద్ద ప్రమాదంగా తయారైన 'కమ్యూనిజానికి' వ్యతిరేకంగా ముస్లింలీగు ఒక పెట్టని కోట అవుతుందనీ చెప్పారు.

తమ పునర్నిర్మాణ కార్యక్రమం ఫలితంగా త్వరలోనే లీగులో 5 లేక 6 లక్షల మంది ముస్లింలను సభ్యులుగా చేర్చడం సులభమవుతున్నారు. పూర్వం విభజన జరగడానికి ముందు కూడ అంత సభ్యత్వమే వుండేదన్నారు.

ముస్లింలీగు మతతత్వ సంస్థ అనీ, దేశానికి బయటనే దానికి వేళ్ళున్నాయనే వాదాన్ని శ్రీ ఇస్మాయిల్ నిరాకరించారు. లీగునుపునర్నిర్మించడం భారత ప్రజాస్వామ్యంలోని అత్యుత్తమ ప్రయోజనాలకే లాభదాయకమన్నారు.

"కమ్యూనిజానికి వ్యతిరేకంగా కాంగ్రెసు నడుపుతున్న పోరాటంలో ముస్లింలీగు ఎంత ఉపయోగకారియో కాంగ్రెసు వారి లో అత్యధిక సంఖ్యాకులు గుర్తించారు. ఎవరో పండిత నెహ్రూలాగ పాతకాలపు భావాలను విడువకుండా వుండేవారు మాత్రమే ముస్లింలీగుపట్ల ఇంకా దురభిప్రాయ పడుతున్నారు" అని చెప్పారు.

'నాగపూర్ తీర్మానాలపై దాడి జరిపినవారే వైదేశిక నీతిని మార్చాలని కోరుతున్నారు'

—ప్రధాని నెహ్రూ విమర్శ

ఇండోర్, నవంబరు 12

"నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాల తరువాత కాంగ్రెసుపై దాడి ప్రారంభించిన వర్గాలే నేడు భారత ప్రభుత్వం తటస్థ విదేశాంగ విధానాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. విదేశాంగ విధానంపై ప్రారంభమైన దాడి దేశంలోని ఆంతరంగిక సమస్యలతో ముడిపడివుంది" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

శ్రీ నెహ్రూ కాంగ్రెసు పార్టిని గురించి యిలా అన్నారు:

కాంగ్రెసుపార్టీ ఎప్పుడూ జీవచ్ఛవంగా పడి ఉండడం నా కిష్టం లేదు. అది ఒక సజీవమైన సంస్థగా బైటనిచిన సమస్యల్ని ఎదుర్కొనగల పార్టీగా వుండాలని నా వాంఛ.

"నాగపూర్ కాంగ్రెసు తీర్మానాల తరువాత కొన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెసుపై దాడి ప్రారంభించాయి. ఈ దాడులు నేడు సరికొత్తరూపం ధరించాయి. సరిహద్దు సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ వెనుకడుగువేసిందని వారి వాదన. భారతదేశాన్ని బయటి ప్రమాదంనుండి రక్షించగల వారు తామొక్కరమే నన్నట్లు ఈ పార్టీలవారు డంభాలు పలుకుతున్నారు. ఈ కేకలు వెడుతున్న వారు మన జాతీయోద్యమ దినాల్లో ముఖం చాటు చేసుకున్నారు; తెర చాటున వుండిపోయారు.

"వచ్చే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్ద పరీక్షను ఎదుర్కొవాల్సివుంది. నాగపూర్ తీర్మానాలను అంగీకరించని వారు కాంగ్రెస్‌లో బాధ్యతాయుత స్థానాల్లో వుండతగరు. అయితే అటువంటివారిని కాంగ్రెసు నుండి బర్తరఫ్ చేయమని కాదు. వారి కటువంటి బాధ్యతగల స్థానాలు యివ్వరాదనే నా అభిప్రాయం.

ప్ర. సో. పార్టీపై విమర్శ

"ఇక ప్రజాసోషలిస్టుపార్టీ విషయానికొద్దాం. కాంగ్రెసులో చేరరాదని ఈ పార్టీ ఒక తీర్మానం చేసింది. కొంతమంది దానిని గూర్చి డప్పాలు కొడుతున్నారు. తమలో చేరాలన్న సమస్యను కాంగ్రెసు ఎన్నడూ లేవనెత్తనే లేదు. మేం చెప్పేదల్లా, అంతా కలసిమెలసి పనిచేద్దామని. కాని కొంతమంది "కాంగ్రెస్‌లో మేం చేరం" అని చెప్పుకుంటున్నారు."

భారత - చైనా సరిహద్దు సమస్య

రాధాకృష్ణన్‌చే ప్రస్తావన

ఆనంద్, నవంబరు 12

భారత ప్రభుత్వం, "పట్టుదల, సమరసభావం" అనే ద్విముఖమైనవిధానం ద్వారా, భారత-చైనా సరిహద్దు సమస్య పరిష్కరించి, దేశ సమగ్రస్వరూపాన్ని సంరక్షించగలదనే ఆశాభావాన్ని ఉపరాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ వెలిబుచ్చారు. డాక్టర్ రాధాకృష్ణన్ సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠ స్నాతకోపన్యాసమిస్తూ పై విధంగా అన్నారు.

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం పూర్తి

ఖిలాయ్, నవంబరు 12

ఉక్కు దుక్కలను వివిధ రకాలుగా ఉపయోగపడే రేకులు, కడ్డీలుగా తయారుచేసే బ్లూమింగ్ మిల్లు నేడు పనిచేయ నారంభించింది.

దీనితో ఈ ఉక్కు కర్మాగార నిర్మాణంలో ఆఖరు ఘట్టం పూర్తి అయింది.

ఈ కర్మాగార నిర్మాణంలో ముడి ఇనుమును ఉత్పత్తి చేయడంతో గత ఫిబ్రవరిలో మొదటి ఘట్టం పూర్తి అయింది; తిరిగి అక్టోబరు 12 వ తేదీన ఉక్కు ఉత్పత్తి ఆరంభమవడంతో రెండో ఘట్టం పూర్తి అయింది.

గత మాసంలో పనిచేయ మొదలెట్టిన 250 టన్నుల శక్తిగల మొదటి బట్టీ ఇంతవరకు 6,800 టన్నులఉక్కు దుక్కలను తయారుచేసింది; ఇప్పుడు యీదుక్కలన్నింటినీ రకరకాల వస్తువులుగా మార్చటంకోసం బ్లూమింగ్ మిల్లులోకి పంపిస్తారు.

వచ్చే డిసెంబరులో బిల్లెట్ మిల్లు కూడ పనిచేయబోతోంది. దీనితో యీ కర్మాగారంలో మార్కెట్టుకు అనువైన ఉక్కుకడ్డీలు మొదలైన వాటి ఉత్పత్తి ఆరంభ మవుతుంది.

ఈ కర్మాగారంలో గుక్కల రూపంలో ఉక్కు తయారవుతోంది. తర్వాత వీటిని రోలింగ్ మిల్లులోకి పంపి, రైలుపట్టాలు, దూలాలవంటి భారీ నిర్మాణ పరికరాలు, కడ్డీలు తదితర వస్తువులు తయారుచేస్తారు.

ఖిలాయ్‌లో ఇలాంటి మిల్లులు నాలుగువుంటాయి - బ్లూమింగ్ మిల్లు, బిల్లెట్ మిల్లు, పట్టాలు, కడ్డీలు తయారుచేసేమిల్లు, మర్చంటుమిల్లు.

ఆరంభంలో వీటిలో పదిలక్షల టన్నుల ఉక్కు దుక్కలను తయారుచేసేవిధంగా యీ కర్మాగార నిర్మాణం జరిగింది.

ఇందులో ఒక్కొక్కదానిలో 250 టన్నుల ఉక్కు తయారుచేసే పెద్ద పెద్ద బట్టీలు ఆరువుంటాయి.

బొగ్గు గనుల జాతీయం

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 12

దేశంలోని బొగ్గుగనులను జాతీయం చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ భూపేష్‌గుప్తా పేరనున్న ఒక అనధికారబిల్లు రాబోవు రాజ్యసభ సమావేశంలో నవంబరు 27 వ తేదీన చర్చకు వస్తుంది.

ఈ బిల్లుకు బ్యాలట్‌లో ప్రథమ స్థానం వచ్చింది. "1961 నాటికి దేశంలోని ప్రైవేటు బొగ్గుగను లన్నింటిని జాతీయం చేయాలి" అని యీ బిల్లు కోరుతున్నది.

ఈ సమావేశంలోనే వనస్పతిలాంటి కృత్రిమనెయ్యికి రంగు వెయ్యాలని కోరుతూ శ్రీ పాణిగ్రాహి పేరనున్న బిల్లుకూడ చర్చకు వస్తుంది.

దేశరక్షణ

(1 వ పేజీ తరువాయి)

సరియైనదే. కాని దేశాన్ని సర్వసౌభాగ్య సమన్వితంచేసి స్వరక్షణ దక్షంగా చేయడానికి మీరు దీక్ష వహించడంద్వారా మీ కోపం వ్యక్తం కావాలి.

సైన్యాలకు కావలసిన అనేక ఆయుధాలు ప్రస్తుతం దేశంలోనే ఉత్పత్తి అవుతున్నవి. రెండు మూడు సంవత్సరాలలో విమానాలు కూడా ఉత్పత్తి చేసుకోగలం. వైమానిక శిక్షణ కవసరమయ్యే విమానాల ఉత్పత్తికై కార్యక్రమం మొదలయింది. రవాణాకు, వైమానిక దళాలకు అవసరమయిన విమానాలు ఉత్పత్తి ఆ తరువాత ప్రారంభిస్తాము. శత్రువును ఎదుర్కొనని, సరిహద్దులు రక్షించుకోవాలంటే ఆధునిక ఆయుధాలు కావాలి. అందుకు దేశం పారిశ్రామికంగా వ్యావసాయకంగా అభివృద్ధికావాలి.

మనం ఆయుధాలకు విదేశాలపై ఆధారపడడం ఇలాంటి సమయాల్లో ప్రమాదకరం.

మన లక్ష్యం సోషలిజం. కాని ఇది పాఠ్యపుస్తకాల్లోని సోషలిజంకానీ, లేక ఇతరదేశాల్లోని సోషలిజం కానీ కాదు. కాని కొంతమంది దీన్ని వ్యతిరేకిస్తున్నారు. అయితే అమెరికాకూడా ఏదో ఒక మార్గంలో ఒకవిధమైన సోషలిజంవైపుకు పోవడానికి వర్గాలను రద్దుచేయడానికి ప్రయత్నిస్తున్నది.

భారతదేశం ఆటు అమెరికా వ్యవస్థను కాని ఇటు సోవియట్ వ్యవస్థను కాని అనుకరించే స్థితిలోలేదు.

మనదేశానికి అనుగుణమైన పద్ధతుల్లో మనం పురోగమించాలి. ఇందుకు ప్లానింగు అవసరం." అని అన్నారు శ్రీ నెహ్రూ.

శ్రీమతి మాఫెకింగ్ బాసుటో వెళ్ళినట్లు వార్త

కేప్‌టవున్, నవంబరు 12

దక్షిణాఫ్రికా కార్మిక నాయకురాలు ఎలిజబెత్ మాఫెకింగ్ బ్రిటిష్ అధీనంలోని బాసుటో దేశం చేరుకొన్నట్లు తెలుస్తున్నది.

పోలీసులకు దొరక్కుండా ఈమె రహస్యంగా దేశ సరిహద్దులను దాటి బాసుటో దేశం ప్రవేశించింది.

ఇండోరు, నవంబరు 11

ఢిల్లీ నుండి నేడు ఇండోరుకు ప్రధాని నెహ్రూ రాగానే రెండు వందల మందికి పైగా జనసంఘ వాలంటీర్లు గుమికూడి రక్షణ మంత్రి కృష్ణ మీనన్‌ను డిస్‌మిస్ చేయాలని నినాదాలిచ్చారు.

కేరళ ప్రభుత్వోద్యోగులకు కుటుంబ పింఛన్‌ల గ్రాట్యుటీ

కొత్త సర్వీసు నిబంధనల జారీ

తిరువనంతపురం, నవంబరు 12

ఉద్యోగం చేస్తూనో, లేక పింఛను తీసుకొన్న 5 సంవత్సరాలలోనో చనిపోయ్యే కేరళ ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు కుటుంబ పింఛనూ, గ్రాట్యుయిటీ చెల్లిస్తారు.

దీనికి అనుగుణంగా కేరళప్రభుత్వోద్యోగ నిబంధనలుమార్చారు. ఈ నిబంధనలు నవంబరు 1 వ తేదీనుండి అమల్లోకి వస్తాయి.

సంవత్సరంసర్వీసుకు, సంవత్సరంలో ఆయనకు వచ్చే జీతభత్యాలలో 9/20 భాగంప్రకారం, ఆయనపనిచేసినకాలానికి గ్రాట్యుయిటీ చెల్లిస్తారు. కాని ఇలా చెల్లించే మొత్తం 15 నెలలలో ఆయనకు జీతభత్యాలు కలిసి, ఎంత మొత్తంవస్తుందో అంతకుమించకూడదు. 30 సంవత్సరాలలో నెలకు సరాసరి జీతం ఎంత పడుతుందో లెక్కవేసి అందులో 3/8 వ భాగం పింఛనుగా చెల్లిస్తారు.

సెలవు నిబంధనలు

సెలవుల విషయంలోకూడా నిబంధనలు మార్చారు. ఇకముందు (అగస్టు నీలు) పూర్తిజీతంపై సెలవు, అర్ధజీతంపై సెలవు అని రెండు రకాలవి సెలవులు మాత్రమే వుంటాయి.

పూర్తి జీతంపై సెలవును 6 నెలల వరకు కూడ పెట్టుకోవచ్చు. అర్ధజీతంపై సెలవు సంవత్సరం సర్వీసుకు 20 రోజుల ప్రకారం ఇస్తారు. దీన్ని పెట్టుకోవడానికి పరిమితిలేదు.

దేశంలోని నిరుద్యోగుల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 12

దేశంలో విఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యాలయాల్లో గత సెప్టెంబరులో రిజిష్టరు చేసుకొన్నవారి సంఖ్య అంతకు ముందు నెలకంటే 10,108 ఎక్కువ. సెప్టెంబరులో కొత్తగా 2,28,417 మంది తమపేర్లను నమోదు చేసుకొన్నారు. కాని ఈ కార్యాలయాలు సెప్టెంబరునెలలో 23,982 మందికి మాత్రమే ఉద్యోగాలు చూపించగలిగాయి. ఉద్యోగాలకై ఇంతవరకు దరఖాస్తులు పెట్టుకొన్నవారి సంఖ్య 14 లక్షల 9 నేలు.

2వ వారం శ్రీ దుర్గా కళామందిరం - విజయవాడ



నెరసిన జుట్టువలన మీరు చిరుబుర్రలాడకండి
ప్రతిరోజు లినా వాడుట గుర్తుంచుకోండి.

లినా

సహజంగా జుట్టును నలుపుచేయును.
లినా మీ జుట్టు సమస్యను
అద్భుతంగా పరిష్కరించును

సౌరాష్ట్ర సుగంధి స్టోర్సు అహమ్మదాబాద్ - 1
సబ్ డిస్ట్రిబ్యూటర్సు: స్వాకో జెనరల్ ఏజెన్సీస్
పోస్టుబాక్సు నెం.: 90, విజయవాడ - 1

తల్లి దండ్రులకు ముఖ్యాగమనిక!

ద్వితీయ శిశు ప్రదర్శన సందర్భమున
ఇన్‌ఫెన్‌టోన్ గ్రైప్ వాటర్ వారి
బహుమతుల సమర్పణ!!

శ్రీ నెహ్రూగారి జన్మదినోత్సవ సందర్భమున బెజవాడ మెడికల్ అసోసియేషన్, మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యమున గవర్నరుపేట ఏలూరురోడ్డుమీద యున్న బెజవాడ మెడికల్ అసోసియేషన్‌వారి ఆవరణలో 14-11-59 న, శిశుప్రదర్శన పోటీలో గెలుపొందినవారికి చక్కని బహుమతులు 'ఇన్‌ఫెన్‌టోన్' కంపెనీ వారిచే వొసంగబడును. గాన యీ సదవకాశమును వినియోగించుకొని మన పురప్రజలు తమ బిడ్డలను తీసుకొని రాప్రార్థన.

షరా: (1) పోటీ ది 13-11-59 న సాయంత్రం 2 గం. నుండి 5 గం.ల వరకు బెజవాడ మెడికల్ అసోసియేషన్ ఆవరణలో జరుగును.
(2) మూడు సంవత్సరములలోపు బిడ్డలు మాత్రమే పోటీకి అర్హులు.
(3) గెలుపొందినవారికి ది 14-11-59 న సాయంత్రం 5 గంటలకు బహుమతులొసంగబడును.

ముఖ్యగమనిక: 'ఇన్‌ఫెన్‌టోన్' పిల్లలను. ఆనందముగాను, ఆరోగ్యముగాను వుంచును.

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు లి.,
H.O. హైద్రాబాదు, బ్రాంచి: విజయవాడ వారిచే ప్రకటింపబడినది.

నలుగురిలోకి వెళ్లినప్పుడు...

...ఆమె జెహాంగీర్ వకీల్ మిల్స్ 'రెసిస్ట్ ప్రింటు' బట్టతో కుట్టిన రవిక తొడుగుకొని ఆకర్షణీయముగా కనబడుతుంది. ఈ బట్టం ఆహ్లాదకరమైన రంగులు మరియు డిజైనులు వెలిసిపోవని. ఎన్నోసార్లు ఉతికినా కూడ ఆమె రవికలు క్రొత్తవాటివలె మురుతలువడకుండా ప్రకాశవంతముగా ఉంటాయని ఆమెకు తెలియును.

జెహాంగీర్ వకీల్ మిల్స్
అహ్మదాబాదు

JVM. 59.1.TL EVEREST

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.